ప్రజాశక్తి

Vol. 3, no. 11

(Sept. 15, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 3, no. 11

(Sept. 15, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

0-2-0 Regd. No. M. 4486

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 3 సంచిక 11 | : సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ ★ పుచ్చలపల్లి సుందరయ్య తమ్మల వెంకటరామయ్య చండ్ర రాజేశ్వరరావు | బుధవారం 15-9-43

బెంగాలులో భయంకర పరిస్థితులు

దేశభక్తులు వెంటనే మేల్కోవాలి

—సోమనాధ లహరి

ఒక చెట్టు నీడలో కుళ్లుతున్న శవం-ముఖంమీద జొమ్మని ఈగలు ముసురుతూన్నాయి. గాలికీ వర్షానికీ అలా పడుంది-చూచే దిక్కు లేదు.

ఇదెక్కడిదంటావా? కలకత్తా మహానగరంలో, బాగా జనసమ్మర్దంగల ఒకరోడ్డుపక్క దీ దృశ్యం. దాన్ని మేము ఫొటో తీస్తుండగా ఆపక్కనుంచే వందలకొలది ప్రజలు నడచిపోయారు. అయినా ఆశవం సంగతి ఆలోచించే దిక్కులేదు.

నేడు కలకత్తాప్రజలకు ఈలాంటిదృశ్యాలు మామూలయిపోయాయి. అగస్టు 21 వ తేదీ నాటికి ఒకవారంరోజుల్లో మరణావస్థలోఉన్న 500 మందిని హాస్పిటళ్లకు చేర్చారనీ; వీరిలో 40 మంది చనిపోయారనీ అసోసియేటెడ్ విలేఖరి రాశాడు. రోడ్లమీదే చనిపోయినవారినీసంఖ్యలో చేర్చలేదు. పైదృశ్యాలు మామూలైపోయాయంటే, వింతఏముంటు ది?

ఆశవానికి కొంచెందూరంలో ఒక వ్యవసాయకూలీ కుటుంబం వంటచేసుకుంటున్నారు. నడివయసు పురుషుడు, అతనిభార్య, పిల్లలు, ఒక బంధువు. తలదాచుకోడానికి వాళ్ళకున్న ఆశ్రయమంతా - ఒక్క గొడుగు. రోడ్డు పక్క కాపరం అంతకు ముదురోజే ప్రారంభమయింది. ప్రస్తుతం ఒక్కపూట భోజనంతో కాలంగడుపుతున్నారు.

"ఉచితంగా భోజనం పెడుతున్నారే - అక్కడికి మీరెందుకు వెళ్లకూడదు?" అని వారి నడిగాను. "తోపులాటలెక్కువ. పైగా, కానిడబ్బు అడుక్కోవచ్చుగాని, అన్నం ముష్టెత్తడమా? మేము మర్యాదగా బతికే కూలీలంగాని, అడుక్కుతినే వాళ్లమూ కాబూ! మాకేదైనా పని చూపించగలరా? పుణ్యం ఉంటుందిమీకు!" అన్నారు.

కరువుబాధలకు బలిఅయి, వ్యవసాయకూలీ ముష్టెత్తుకుంటున్నాడు. కాని, అతనిఆత్మగౌరవం ఎక్కడికిపోతుంది? అతనింకా పండించి, ఉత్పత్తి చేయగల సమర్థుడే - దేశాని కతని అవసరం ఎంతోఉంది. కాని, అతను తన కుటుంబంతో ఒకళవంక్తక్కకి చేరుకున్నాడు. క్రిమంగావీళ్ళుకూడా....

ఊహించలేదు

కలకత్తాలోని కార్మికులకు, వర్తక గుమాస్తాలకు వారుపనిచేసే ఫ్యాక్టరీలలో, కొద్దో గొప్పో - బియ్యం దొరుకుతున్నాయి కాని, వీధులవెంట తిరిగి అమ్ముకునేవారు, దుకాణదారులు వీళ్ళకు సరుకు అసలే దొరకదు. వీరిసంగతి మహాఘోరంగా ఉంది.

కళ్ళద్దాలమ్ముకొనే ఒకతను నెలకు 50 రూపాయిలు సంపాదించేవాడు. దొంగ మార్కెట్టుకో బియ్యం కొనుక్కోవడం అతనికి తలకుమించిన పని. అంగళ్ళ దగ్గర బారుల్లో నిల్చోవాలంటే, కళ్ళద్దా లమ్ముకోవడం ఎలా? ఉద్యోగంలోఉన్న తన స్నేహితులదగ్గరనుంచి యిదివరకు చవుకబారు బియ్యంకొని పోగుచేసుకున్నాడు. కాని, ఈరోజుల్లో అలాంటి సహాయంచేసేవారెవరు? మధ్యతరగతి బీదప్రజల్లో ఇరుగు పొరుగు చెలిమి, సహకారబుద్ధి నేటి కరువుమంటల్లో అంతరించిపోయాయి.

బియ్యంధర మణుగు 25 రూపాయిలు-30—35—40 యీవిధంగా, అంతా రెండు నెలల్లో, పెరిగిపోయింది. ఇంకా పెరిగిపోతూంది. అంతా పిచ్చెత్తిపోయారా- ప్రపంచం తల్లకిందులయిపోతూందా- ఓరి భగవంతుడా, దీనికి అంతులేదా! అని గుండె కొట్టుకున్నాడు కళ్ళద్దాలమ్ముకునే ఆయన. తాను జాగ్రత్తగా నిలవచేసుకున్న బియ్యం మెల్ల మెల్లగా తరిగిపోతున్నాయి. కాబట్టి, అతడొక ఉపాయం కనిపెట్టాడు. రోజుకు పిడికెడు చొప్పున తన రేషన్ తగ్గించుకుంటున్నాడు. ఈ విధంగా తన శరీరాన్ని తన చేత్తోనే చంపుకొంటున్నాడు!

నిరాశ

మరోసంగతి చూడండి. నెలకు 20 రూపాయిలకన్నా తక్కువ రాబడిగల వారికి చవుక ధరకు బియ్యం అమ్మడానికి ఉదారబుద్ధి గల కొంతమంది మార్వాడీలు అంగీకరించారు. నెలకు 150 లేక 200 సంపాదించే ఒకాయన పిచ్చి మానిపించడం ప్రారంభించాడు. "రోజూ రా ప్రజలను మోసంచేసి, డబ్బు పోగుచేసి, ఆపాపం పరిహారం కావడానికి సాయంత్రం చీమల కింత పంచదార జల్లే ఈ మార్వాడీలధర్మబుద్ధి నాకు తెలియనిదా? చుట్టుపక్కల గ్రామాలనుంచి కాచు చవుకగ బియ్యం కొని, ఇక్కడ కొంచెంత ధరలకు అమ్ముతూన్నది వీరేగదా! వీళ్ళతో పనేందుకు- ప్రభుత్వమే చవుకంగడులు పెట్టాలి. ఈఅగచాట్లన్నీ యీ లీగు మంత్రివర్గంవల్లే వస్తున్నాయ"ని విరుచుకుపడ్డాడు. ప్రజారక్షణదళాలు, కమ్యూనిస్టుపార్టీ కొంత మంచిపనే చేస్తున్నాయని ఒప్పుకున్నాడు. అయినా, ఈప్రభుత్వాన్ని వెళ్ళగొట్టనిదే యేమీ లాభం లేదంటాడు. జపానోడో నేదోవచ్చి వీళ్ళను వెళ్ళగొడతాడన్నాడు —అదంతా నీళ్ళగారిపోయిందన్నాడు.

"ఇక మనకు చేతనయిందొక్కటే — చావడం"-అని చివరకు ముగించాడు.

ఇతనిలో దేశభక్తి లేకపోలేదు. జపాను అనుకూలుడెంతమాత్రం కాడు. కాని, నిరాశ అతనిలో మూర్తీభవించింది. ఆహారసమస్యను గురించి ఆలోచించడానికి మంత్రివర్గం ఏర్పాటుచేసిన సభలో కాంగ్రెసు నాయకుడు కిరణ్ శంకరరాయ్ అన్నమాటలు జ్ఞాపకం చేశాడతను. ఏమీ పనిచేయకుండా వుండడానికి కారణం ప్రభుత్వమే అని చెప్పి — చావడం ఒక్కడి మినహ [illegible] ఆక్రోశించాడు, కిరణ్‌శంకరరాయ్.

ఒక దేశభక్తునికి తన సోదర ప్రజలశక్తి సామర్థ్యాలమీద విశ్వాసం సడలిపోతే అంత చిక్కొస్తుంది. దేశభక్తితో తానే సంఘటిత పరచిన శక్తినంతను మరిచిపోయినాడు. పైగా సంఘటనలు ఈ విధానం [illegible] స్పష్ట పరిచాయి.

దేశభక్తులు కదలరా?

నా ఆలోచనల్లో ఇదిపైన ఈ విషయం, మహోన్నైపు ఫరీద్‌పూర్‌నుంచి మిత్రుడొకడు రాసిన యీ క్రింది వాక్యం:

"గోనైదాస్ట్‌లో బజారులో ఒకపుత్రవాడు ఆకలితో పడిఉన్నాడు, లిరుగాడే శక్తి అతనిలో లేదు. ఒకనాడు రాత్రి ఒక నక్క వచ్చి అతని మడికాలు సగంతినేసింది. కొన్నాళ్ళు అలాగే అతను సగంచచ్చి పడిఉన్నాడు. ఎవ్వరూ అతన్ని గురించి శ్రద్ధతీసుకోలేదు. నిన్నరాత్రి ఆ నక్క మళ్ళీవచ్చి అతన్ని చీల్చి తన ఆకలి తీర్చుకుంది. గట్టిగా అరవడానికయినా అతనికి శక్తి లేకపోయింది. నక్క తినగా మిగిలిన కళేబరం ఉదయం కనబడింది."

ఆ దాలుదేనా అలాంటి నిస్సహాయస్థితిలో ఉన్నది. లేక మన జాతి అంతానా? ఇలాంటి దుర్ఘటనలువిని కూడా, దేశభక్తులు కదలరా? ప్రభుత్వాన్ని తిడుతూ, చేతులు ముడుచుకొని చావవలసిందేనా మనగతి? స్వంత కృషితో మనం చేయగలది ఏమీలేదా?

ఈ ఆరాటం నా ఒక్కడిలోనేకాదు. ప్రతి మధ్యతరగతి దేశభక్తునిలోనూ ఉంది. ఇందుకు నిదర్శనం డాక్టర్ శ్యామప్రసాద్. సోదర ప్రజల బాధలు చూచి ముఖర్జీ నీరయిపోతున్నాడు. కరువు నివారణ కమిటీలతో కలిసి పనిచేస్తాడు. మంత్రివర్గం దగ్గరకు కూడా వెళ్తాడు-ప్రజల బాధలు తీర్చడానికి యేదో ఒకటి చేయాలని ఆరాటపడతాడు. కాని, లీగంటే యేమాత్రం గిట్టని దేశభక్తుడతను. ప్రజల బాధలు తీర్చడంకోసమయితేమాత్రం, లీగుతో చేతులు కలపడమా? ఎప్పటికీ కూడదనుకుంటాడు. "తిండి దొంగల మాటా? అసలు తిండిదొంగలే లేరు! సేనలకోసం బియ్యం ఖర్చుచేయడం(మిగతా 8 వ పేజీలో)



★ ఉదయాన్ని రేషన్ ప్రకారం బియ్యం కొనుక్కోడానికి, రాత్రే రోడ్లమీద పడుకున్న అన్నార్తులు. ★

బుధవారం ప్రజాశక్తి 15-9-43

బుడమేరు, పోలవరం, స్కీములను కొనసాగించాలి

ఈ సంవత్సరం ప్రత్యేక డివిజనులను నియమించి, ఇన్‌వెస్టిగేషన్‌లను పూర్తి చేస్తున్న బుడమేరు, పోలవరం, స్కీములను వెనుకకు నెట్టి, ప్రభుత్వం పోలవరం బెజవాడ డ్రైయినేజిడివిజన్‌లను (పోలవరం డివిజనులో ఒక ప్రధాన డివిజను, 4 సబ్‌డివిజన్‌లు, ఉంటాయి. ప్రధాన డివిజన్‌లో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 4 గురు అసిస్టెంటు ఇంజనీర్లు, షుమారు 20 మంది సూపర్‌వైజర్లు, ఓవర్‌సీర్లు, ఉండి పోలవరంవద్ద రిజర్వాయరు కట్టడానికి పనిచేస్తారు. సబ్‌డివిజన్‌లో ఒక అసిస్టెంటు ఇంజనీరు, 3 గురు ఓవర్‌సీర్లు ఉండి పనిచేస్తారు. బెజవాడ డ్రెయినేజి డివిజన్‌లో కొల్లేటిముంపు నివారణకై, బుడమేరు - తమ్మిలేరులకు రిజర్వాయర్లు కట్టుటకుగాను, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 3 సబ్‌డివిజన్లకూ 3 రు అసిస్టెంటు ఇంజనీర్లు, ఇంకా 15 మంది సూపర్వైజర్లు, ఓవర్‌సీర్లు ఉండిపనిచేస్తారు.) రెండింటినీ అనంతపురం జిల్లాకు మార్చింది. ఇకమీదట యీరెండుచోట్లకూడా, ఒక్కొక్క సబ్‌డివిజన్‌వుండి పనిసాగిస్తూ ఉంటుందట. ఒక్కొక సబ్‌డివిజన్‌తో ఈ స్కీములను పూర్తిచేయడం సాధ్యంగానిపని. అందుచేత, యీ రెండుస్కీములు కూడా వెనుకబడిపోక తప్పదు.

అనంతపురంజిల్లాలో కరువుక్యాంపులవద్ద పనికీ, అధికాహారోత్పత్తికొరకు తలపెట్టిన ఇర్రిగేషన్‌స్కీముల నిర్మాణానికీ, అవుసరమైన సూపర్‌వైజర్లూ, ఓవర్‌సీర్లు, తక్కువైనందువల్ల, ఈ రెండు డివిజన్‌లనూ అనంతపూర్ జిల్లాకు మార్చినట్లు ప్రభుత్వం కారణాలు చెబుతోంది. పోలవరం, కొల్లేటిముంపు నివారణస్కీములు రెండూ, అంత తొందరగా పూర్తి చేయవలసినవి కావని ప్రభుత్వ ఉద్దేశం.

అనంతపురంజిల్లాలోని వర్కు్సు తొందరగా పూర్తిచేయవలసిందే. ఆజిల్లాలోవున్న కరువును పరిష్కరించుటకు, అక్కడ నిర్మించబోయే ఇర్రిగేషన్‌వర్కు్సు బాగాతోడ్పడతాయి. అందుచేత ఆస్కీమును ఎవ్వరూ కాదనరు. పైగా సంతోషిస్తారుకూడా. కాని; అనంతపురం జిల్లాలోనూ, రాయలసీమ అంతటిలోనూ వున్న కరువునూ, రాజధానిమొత్తంమీద వున్న కొరతనూ, తొలగించాలిఅంటే అనంతపురంవర్కు్సులోపాటు సాధ్యమైన అన్నిచోట్లా ఇర్రిగేషన్ వసతులు కల్పించాలి. అలా చేసినప్పుడే అధికాహారోత్పత్తిచేసి కరువును పూర్తిగా తొలగించగలుగుతాం. కాబట్టి ఓవర్‌సీర్లూ, సూపర్‌వైజర్లూ, తగినంతమంది లేరనే కారణంతో పోలవరం బుడమేరుల స్కీములను వెనుకకు నెట్టివేయకూడదు. స్టాఫ్‌ను వృద్ధిచేసుకొని యీస్కీములను పూర్తిచేయాలి. ఇందులోనూ, కొల్లేటిముంపు స్కీమును తొందరగా పూర్తిచేయవచ్చును. ఈస్కీము ననుసరించి బుడమేరు, తమ్మిలేరు, రిజర్వాయర్లు కట్టడానికీ; ఉప్పుటేరును వెడల్పుచేసి, కొల్లేటినుండి మురికినీటిని ధారాళంగా సముద్రంలోకి పోయే ఏర్పాట్లు పూర్తిచేయడానికి, సుమారు 1 కోటి 70 లక్షల కంటె ఎక్కువఖర్చు పెట్టనక్కరలేదు. ఇందువల్ల 60 వేల యకరాలను ముంపునుండి తప్పించవచ్చు. ఇంకొక 60 వేల యకరాల మెరకభూమి పల్లపుసాగులోకి వస్తుంది. ఈ విధంగా షుమారు ఒక లక్ష టన్నుల ధాన్యం అధికంగా పండించడానికి ఈస్కీము తోడ్పడుతుంది. అధికాహారోత్పత్తి యొక్క అవసరం చాల ఎక్కువగాయున్న ఈ తరుణంలో, యీ స్కీము చాల ఉపయోగపడుతుంది. ఇక ఆర్థికదృష్టిలో జూచినా, ముంపుబాధ తప్పిపోవడంవల్ల రైతులకు లక్షల కొలది రూపాయలు లాభం కలుగుతుంది. రెమిషన్ యివ్వనక్కరలేనందువల్ల, కొత్తగా సాగులోకివచ్చే భూములపై శిస్తువసూళ్ళవల్ల, ప్రభుత్వానికి కూడా ఈస్కీమువల్ల లాభం వస్తుంది. అందుచేత స్టాఫ్‌ను తగినంతగా వృద్ధిచేసుకొని, వెంటనే ఈస్కీమును పూర్తిచేయుటకుగాను ప్రభుత్వం యీదిగువపద్ధతు లవలంబించాలి.

(1) ఇర్రిగేషన్ గుమాస్తాలనూ, డ్రాఫ్ట్సుమన్‌లనూ, ప్రమోట్‌చేసి, ఓవర్‌సీర్లుగా తీసుకోవాలి. (2) రిటైరయిన ఓవరుసీర్లనూ, ఇంజనీర్లనూకూడా మళ్ళీ పనిలోకి తీసుకోవాలి. (3) సెలవులమీదనున్న ఓవర్‌సీర్ల, సూపర్‌వైజర్ల సెలవులను రద్దుచేయాలి. (4) లోకల్‌ఫండు స్టాఫ్‌నుకూడా, పి.డబ్ల్యు.డి. పనికిగాను వుపయోగించాలి. (5) మార్చిలో పరీక్షలయిన యింజనీరింగువిద్యార్థుల పరీక్షాఫలితాలను, ఏప్రియల్‌లోనే ప్రకటించి, వెంటనే వారిని సర్వీసులోకి తీసుకోవాలి. (6) దుగ్గిరాల సబ్‌డివిజనులో మెయిన్‌కెనాల్, బాపట్ల సబ్‌డివిజన్‌లో ఒంగోలు, కృష్ణా ఈస్టరన్‌డెల్టాలో వుయ్యూరు, రేపల్లె సబ్‌డివిజన్‌లో మున్నంగి, సూపర్‌వైజర్ల సెక్షనులను ఓవరుసీర్ల సెక్షనులుగా మార్చి, సూపర్‌వైజర్లను అవసరపనులకుగాను తీసుకోవాలి. (7) మెరిట్సువున్న ఓవర్‌సీర్ల నందరినీ సూపర్‌వైజర్లుగా తీసుకోవాలి.

ఈవిధంగాచేస్తే తగినంతమంది సూపర్‌వైజర్లూ, ఓవర్‌సీర్లు దొరుకుతారు. అప్పుడు పోలవరం, బుడమేరు స్కీములు రెండూకూడా, నిలిపివేయకుండా, పూర్తిచేయడానికి వీలవుతుంది. కాబట్టి, ప్రభుత్వం స్టాఫ్‌ను వృద్ధిచేసుకొని, స్కీములను పూర్తిచేసి అధికాహారోత్పత్తి కార్యక్రమాన్ని ఫలప్రదం చేయాలి.

ఈ స్కీములను ఆపివేయకుండా వెంటనే పూర్తిచేయవలసినదిగా రైతులూ, రైతు సంఘాలూ పిటీషన్లద్వారానూ, రాయబారాలద్వారానూ ప్రభుత్వాన్ని కోరాలి.

మన రాజకీయాలు

ఆహారసమస్యాపరిష్కారానికి వివిధప్రభుత్వాలు తీసుకోనేచర్యలు

నేడు దేశంలో అన్ని మూలల అతి భయంకర రూపంతో తాండవమాడుతూన్న ఆహారసంక్షోభం ఇండియా ప్రభుత్వాన్ని కొంత కదలించింది. ఈ నెల 8 వ తేదీన ఇండియా ప్రభుత్వ సభ్యుడైన జె. పి. శ్రీవాస్తవ లాహోరులో ప్రసంగిస్తూ, తరుగు ప్రాంతాలకు రవానాచేయబడు స్టాకుల్ని ఎక్కువ ధరలకమ్మి లాభాలు సంపాదించే పద్ధతిని అరికట్టుటకు ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియజేశాడు. బెంగాల్ ప్రధానికొక మెమొరాండం పంపుతూ, అందులో బెంగాల్ కరువును గురించి వచ్చే వార్తలు కేవలం అతిశయోక్తులంటూ వాదించే ఢిల్లీ అధికారవర్గాన్ని తీవ్రంగా విమర్శించాము. ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం చేయవలసిందని కోరాము. రైళ్ళనేగాక, ఓడలనుకూడా ఆహార పదార్థాల రవానాకు వినియోగించే నిమిత్తం, మన సముద్ర తీరాలలోవున్న ఓడలపై కంట్రోలు విధానం అమలు జరుపుటకు ఇండియా ప్రభుత్వం దేశరక్షణచట్టాన్ని ఆచరణలోకి తీసుకురాబోతూంది. నిలవవ్యాపారాన్ని, అధికలాభాల దోపిడీని, అరికట్టుటకొక ఆర్డినెన్సునుకూడా అమలు జరుపబోతూన్నట్లు తెలుస్తోంది. బెంగాల్ కరువు బాధితుల సహాయార్థం మిగులు ప్రాంతాలలో పనిచేసే కరువు నివారణ సంస్థలుగాని, వ్యక్తులుగాని, ఉచితంగా ఆహారపదార్థాలను పంపదలచుకుంటే, వాటిని బెంగాల్ ప్రభుత్వం ద్వారా వివిధ సంస్థలకు (ప్రభుత్వంచే గుర్తించబడినవి) చేర్చే యేర్పాట్లుగావించ వలసిందని ఇండియా ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు, సంస్థానాలకు, ఉత్తరువులు జారీచేసింది. అట్టి సంస్థలుగాని, వ్యక్తులుగాని, స్థానిక ప్రభుత్వోద్యోగుల ద్వారా అనుమతి సంపాదించవచ్చు.

బెంగాల్ ప్రభుత్వం సరుకును స్వయంగా కొంటూంది

ఇలాగే, బెంగాల్‌లో లీగ్ మంత్రివర్గం కరువు నివారణకు కొన్ని చక్కని చర్యలు తీసుకొంటూంది. ప్రభుత్వమే స్వయంగా వర్తకులవద్ద బియ్యం కొని అన్నార్తులకు చౌకగా విక్రయించుతోంది. 10 వ తేదీని కలకత్తాలో మణుగు 1 కి రు. 24 చొప్పున 25 వేల మణుగుల బియ్యం యీవిధంగా కొన్నట్లు వార్త. ఇటీవల అమలుపరచబడిన ధరల కంట్రోలుఫలితంగా, బీర్‌భూమ్ మొదలయిన జిల్లాలలో బియ్యం ధర మణుగు రు. 22 లకు తగ్గింది. (ఇదివరలో మణుగు రు. 35 వరకూ అమ్మింది) కంట్రోల్ నిబంధనల నుల్లంఘించినవారి ఆచోకీ యిచ్చిన వారికి బెంగాల్ ప్రభుత్వం రు. 1000 వరకూ బహుమతు లిస్తామని ప్రకటించింది.

మద్రాసు రాజధానిలో

మన రాజధానిలో కూడా ప్రభుత్వం ఆహారసమస్యను పరిష్కరించుటకు కొన్నిముఖ్యమైన చర్యలకు పూనుకుంది. మద్రాసు నగరంలో రేషనింగ్ రావడంవల్ల ఒక క్రమపద్ధతి ప్రకారం 7 లక్షల జనాభాకు తిండి దొరుకుతోంది. ముందుగానే ఒక నెలకు సరిపోవు స్టాకు నిల్వలో ఉంటుంది. ఇలాగే కోయంబత్తూరు, మలబార్, విశాఖపట్నం జిల్లాలలోని 7 పట్టణాలలో రేషనింగ్‌చట్టం అమలులోకి వచ్చింది. తరుగుప్రాంతాలలోని యితర పట్టణాలలోకూడా త్వరలో రావచ్చు. కావేరి డెల్టాలో యీయేడు పండే "కురువై" పంటను ప్రభుత్వమే స్వయంగా కొనాలనీ, రైతుల వద్ద ధాన్యరూపేణ శిస్తులు వసూలుచేయాలనీ, మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తూన్నట్లు శ్రీ ఎస్. వి. రామమూర్తి (ప్రభుత్వ ఎడ్వైజరు) తెలియజేశారు. మద్రాసు రాజధాని కంతకూ ఒక ఆహారకమిటీ నిర్మించబడబోతూన్నదనీ, అందులో 12 గురు అనధికారసభ్యులు కూడా ఉంటారనీ, అతడు తెలియజేశాడు.

సైనికుల దాతృత్వం

బెంగాల్ ప్రజల్ని కరువుబాధనుండి రక్షించడానికి సైనికులు సహితం ముందుకొస్తున్నారు. మద్రాసులో కొంతకాలంనుండి యుద్ధ పరిశ్రమల ప్రదర్శనంలో పాల్గొంటూన్న సైనికులు రు. 730 వసూలుచేసి బెంగాల్ కరువు నివారణనిధికి యిచ్చారు. వారి తరపున "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రిక కార్యాలయానికి ఒక వ్యక్తివచ్చి, రు. 730 ఎడిటర్ టేబిలుమీద పెట్టి, యిలాఅన్నాడు: "బెంగాల్ కరువునుగురించి మీ పత్రికలో వచ్చి బొమ్మలను చూచాం. ఎంతో కొంత సహాయం చెయ్యాలని తీర్మానించుకున్నాం. మా యూనిట్‌లోవున్న ప్రతి ఆఫీసరు, సైనికుడు, సంపాదించే ఒక రోజు పైకంతో యీ మొత్తం అయింది. ఈవిధంగా ప్రతినెల కొంత యివ్వాలని మాలో కొందరం నిర్ణయించుకున్నాం." బెంగాల్ సైనిక శాఖవారు తమకువచ్చే పాలసప్లయిలో 200 టన్నుల పాలను కరువు బాధకు గురియైన పిల్లలకు, తల్లులకు పంచే నిమిత్తం విడుదల చేశారు.

దేశభక్తుల పిలుపులు

ఆహార సమస్యను పరిష్కరించడానికి లీగ్ దేశభక్తులు ఇతర దేశభక్తుల కేమాత్రం వెనుకపడ్డంలేదు. అఖిలభారత ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు బెంగాల్ బాధితులకు విరివిగా సహాయం చేయవలసిందని ముస్లిం విద్యార్థులందరికీ హెచ్చరికగావించాడు. సింధు ముస్లింలీగ్ సంయుక్త కార్యవర్గ ఆరాష్ట్ర కాంగ్రెసు నాయకులందరినీ విడుదలచేయవలసిందని సింధు మంత్రివర్గాన్ని హెచ్చరిస్తున్నాడు. సరిహద్దు రాష్ట్రంలో నిర్బంధించబడిన కాంగ్రెసు నాయకులందరినీ విడుదల చేయడానికి అక్కడి మంత్రివర్గం నిర్ణయించింది. ఆహారసమస్యను పరిష్కరిందుటకై ఇన్నాళ్ళనుండి జైళ్ళలో నిస్సహాయులుగా నిర్బంధించబడి ఉన్న తమ ప్రతికక్షులయెడల మంత్రివర్గం ప్రదర్శించిన యీ ఉదార స్వభావం ప్రశంసించదగినది. ఆహారసమస్యను పరిష్కరించుటలో యీవిధంగా ధైర్యంతో ముందుకొచ్చిన సరిహద్దు మంత్రివర్గాన్ని శ్లాఘించని దేశభక్తులుండరని విశ్వసిస్తున్నాం.

వివిధ రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం యీవిధంగా ఆహారసమస్యను పరిష్కరించడానికి అభివృద్ధికరమైన స్కీములు కొన్నింటిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తూన్నప్పటికీ, వివిధ జాతీయసంస్థల సహకారం తీసుకోకుండా, కేవలం నిరంకుశోద్యోగులపై ఆధారపడితే, ప్రజలకు చేయగలిగినంత సహాయం చేయలేకుండాపోతారు. కాబట్టి, ఆ యా ప్రభుత్వాలు వేర్వేరు రాజకీయపార్టీల ప్రతినిధులతోగూడిన ఐక్య ఆహారకమిటీల సహాయం తీసుకోవలసియుంది.

13-9-43

—కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

బెంగాల్ ప్రజల్ని రక్షించడమే దేశాన్ని రక్షించడం

భారత కమ్యూనిస్టుపార్టీ గావించిన హెచ్చరిక

బెంగాల్ ప్రజలు యిదివరకెన్నడూ అనుభ వించని బాధలు నేడనుభవిస్తున్నారు. రాష్ట్ర మంతటా అసంఖ్యాక ప్రజలు తిండిలేక మల మల మాడుతున్నారు. ఆ విషాదం నిలవ లేక, వేలకొద్దీ ప్రజలు మొదలింగా మృత్యువు వాత పడుతున్నారో పత్రికలద్వారా తెలుసు కుంటున్నాం. ఇట్టి బాధలు నాలుగు నెలల క్రితమే ప్రారంభమయాయి. ఈ రోజున సామాజిక జీవనమే బెంగాల్‌లో ఛిన్నాభిన్నం అవుతోంది. తమచే గాఢంగా ప్రేమించ బడు కుటుంబాలు నెమ్మది నెమ్మదిగా మట్టిలో కలిసిపోవడం చూడ్డానికి చూడలేక, కొంపలు ఇళ్లు విడిచి వెళ్ళిపోతున్నారు. పసిపిల్ల పెద్దవాళ్లలలో పొట్ట పోసుకోవడం మానవులకు దుస్సా ధ్యమై, పసుపువ్వ త్రుంచి చేసుకుంటున్నారు. తల్లులు తమ ముద్దుబిడ్డల్ని రోడ్లపక్క విడిచి పెట్టి దూరదేశాలకు ప్రయాణమై పోతు న్నారు. పాపం, ఆ అమాయక పసికందుల యెడ విధి అయినా కనికరించకపోతుందా! అని ఆ తల్లుల భ్రమ. పల్లెటూళ్ళలో చెమ టోడ్చి పనిచేసే పేదరైతులు, వ్యవసాయ కూలీలు, కసుపులు చేతబట్టుకొని, పట్టెడన్నం కొరకు కలకత్తావంటి పట్టణాలు ప్రవేశిస్తు న్నారు. పట్టణాలలో చిన్న చిన్న చేతి పరి శ్రమలవల్ల జీవించే ప్రజాసామాన్యం యిం టింటికీ తిరిగి బిచ్చమెత్తుకోవలసిన గతి పట్టింది. గౌరవంగా జీవించే మధ్యతరగతి యిండ్లలో కూడా బియ్యం కరువయాయి. పప్పు, దుంపలు, ఆకులు, కలిపి వండిన పొంగలి సర్వసామాన్యమైన భోజనవస్తువు అయింది. తినిపారవేసిన ఎంగిలి విస్తళ్ళ దగ్గర కుక్కలు, మనుష్యులు కలిసి పెనుగు లాడవలసిన గతి పట్టిందంటే, బెంగాల్‌లో ఎంతటి దారుణపరిస్థితు లేర్పడ్డాయో ఊహిం చుకోవచ్చు.

ఈవిధంగా, వేలకొద్దీ ప్రజలు యింటికి దూరంకావడంవల్ల, తినరాని వస్తువులు తిన డంవల్ల, కలరా-టైఫాయిడ్-మలేరియావంటి అంటువ్యాధులు వ్యాపించాయి.

తోడ సోదరులవైపు దీనంగా చూస్తున్నారు

లోపల ఆకలి; బయట రోగాలు! 6 కోట్ల 2 లక్షలమంది బెంగాలీ సోదరులు యీరోజున తిండిలేక నాశనమైపోతున్నారు వీరు మన తోడి దేశీయులు; మన రక్త మాంసా లలో వీ రొకభాగం. వీరు తమ తోడి సోద రులవైపు దీనం చూస్తున్నారు వారికి మనం తిండి పెట్టి సోదర ధర్మాన్ని నిర్వర్తించక పోతే, రేపు మనకుకూడా అదేగతి సంప్రాప్త మవుతుంది. తక్షణమే బెంగాల్ ప్రజలకు తిండిపెట్టి రక్షించడం అంటే, దేశానికంతకూ అట్టి గతే పట్టకుండా కాపాడడ మన్నమాట. బెంగాల్‌కి సహాయం చేయడమంటే, మనకు మనం సహాయం చేసుకోవడమన్నమాట.

జపాన్ బాంబులు మనమనోనిబ్బరాన్ని పరీక్షించబోతున్నాయి

భారత స్వాతంత్ర్యం కొరకు ఉవ్విళ్ళూరే ప్రతి దేశభక్తుడు యీవిషయమై ఇంతకంటె కూడా లోతుగా ఆలోచించడ మవసరం. నెల రోజులలోవర్షాలుఆగిపోతాయి. దండయాత్రకు అనుకూల్యమైన రోజులు ప్రారంభమవుతాయి. బెంగాల్ప్రజలపై జపాను ముష్కరులు బాంబులు కురిపించి, భారతీయుల మనోనిబ్బ రాన్ని పరీక్షించుతాయి. జపాన్ సేనలు బెంగాలు రాష్ట్ర మంతటినీ యుద్ధరంగంగా మార్చివేస్తాయి. ఇటు మిత్రరాజ్య సేనలు

బెంగాల్‌ను ప్రవాస కేంద్రంగా చేసుకొని, మనకు వాటికి సన్నాహాలు చేస్తున్నాయి. వాటికి ఎప్పటి కప్పుడు విరివిగా సప్లయిలు పంపవలసిన బెంగాల్ ప్రజలు యుద్ధరంగానికి వెనుకభాగంలో తిండిలేక, నిస్సహాయస్థితిలో ఉన్నారు ప్రజలకు మనోనిబ్బరం, ఆత్మ విశ్వాసం ఎక్కువగా వుండవలసిన యీ సమయంలో యీస్థితి ఎంతైనా అపాయకరం. "బర్మా బియ్యంతో విసుకున్నాం. ఇదుగో!" అని జపాన్ రేడియో కూతలు కూస్తోంది. కాబట్టి, బెంగాలుకు తిండిపెట్టడమంటే, మన మాతృదేశాన్ని రక్షించుకోవడమన్న మాట; అన్నార్తుల మనోనిబ్బరాన్ని బలపరచడ మన్నమాట; తోటి దేశీయులందరూ ఎనుడు చేయూత ఇస్తున్నారనే ఆత్మ విశ్వాసం బెంగాల్ ప్రజలలో కలిగించడ మన్నమాట.

తక్షణమే బెంగాల్‌కు ఆహారపదార్థాల నంద జేయడం అంటే, జపాన్ హంతకుల దండ యాత్ర సన్నాహాలను భగ్నమొనర్చడమన్న మాట. వారిపై ఎదురుదాడికి జరిగే సన్నాహా లను జయప్రదమొనర్చడమన్నమాట.

పార్టీసభ్యులకు హెచ్చరిక

ప్రతి కమ్యూనిస్టు, ప్రతిపార్టీ యూనిటు బెంగాల్ కరువుబాధితుల సహాయార్థం ఒక రోజు నిర్ణయించి, విరివిగా వసూళ్లు చేయ వలసినదిగా సెంట్రల్‌కమిటీ హెచ్చరిస్తోంది. దేశభక్తులందరి సహకారంతోను, అన్ని ప్రజాసంస్థల తోడ్పాటుతోను, ఆరోజు కార్య క్రమాన్ని జయప్రదంగా కొనసాగించవలసి యుంది.

పంజాబు రైతులు తమయొక్క స్థావరాలలో కొంత ధాన్యాన్ని బెంగాల్ రాష్ట్రానికి అమ్ము టకు ప్రత్యేకించ వలసినదిగా సెంట్రల్‌కిసాన్ కౌన్సిల్ గావించిన తీర్మానాన్ని పార్టీ అభినం దించుతోంది.

"కోతలు పూర్తికాగానే మీ ధాన్యాన్ని నిలవ వ్యాపారస్థుల కమ్మవద్దు; బెంగాల్ ప్రజల్ని రక్షించడానికి రిజర్వు చేయండి!" అనే నినాదాన్ని పంజాబు రైతాంగం అమలు పరచేలాగు ఆ రాష్ట్రపార్టీ కమిటీ తప్పక రైతులందరినీ సమీకరించగలదనే విశ్వాసం ఉంది.

రైతులలో ప్రచారం

సిక్కు రైతాంగాన్ని పార్టీ యీ విధంగా సంబోధిస్తుంది: సైన్యంలో చేరిన మీ వీర పుత్రులు బెంగాల్ రాష్ట్రంలోను, బెంగాల్‌కు పొలిమేరజిల్లాలలోను, ప్రాణాలకు తెగించి ఆ రాష్ట్ర సరిహద్దుల్ని, బెంగాల్ భూమిని, కాపాడుతున్నారు. కాని, ఆ బెంగాల్‌లోనే అశేష ప్రజాసామాన్యం ఆకలిమంటలకు ఆహుతి అవుతున్నది. వారు కూడా మీవంటి రైతాంగమే. అట్టి బెంగాల్‌కు మీరు తక్షణమే ఆహారపదార్థాలను పంపడంవల్ల యుద్ధరంగా నికి వెనుకభాగంలోఉండి పోరాడటానికిసాయ పడే ప్రజల్ని బలపరచిన వారౌతారు; మీ తోడి రైతాంగానికి సహాయంచేసి, మీ సోదర ధర్మాన్ని నిర్వర్తించిన వారౌతారు. మన మాతృభూమిని రక్షించినవా రౌతారు.

ముస్లిం రైతాంగానికి పార్టీ యీవిధంగా విజ్ఞప్తిచేస్తుంది: బెంగాల్ ప్రజలలో ముస్లి ములే అధికసంఖ్యాకులు. వారిలో అధికభాగం పేదరైతులు. వారంతా యీరోజున తిండికి మాడ పడుతూ. బెంగాల్‌లో ముస్లింలీగ్ మంత్రివర్గం అధికారంలో వున్న బెంగాల్‌కు మీరు ధాన్యం పంపడంవల్ల ముస్లింలీగ్‌కు బలం చేకూర్చినవా రౌతారు; లీగ్ మంత్రివర్గానికి బలం చేకూర్చినవా రౌతారు; భారతీయులందరిచేతను ప్రేమించబడు మన మాతృదేశాన్ని కాపాడినవారవుతారు.

పంజాబులో నిలవ వ్యాపారస్థులకు ప్రభు త్వోద్యోగులు ఏవిధంగానూ సహాయం చేయ రాదు. ఇండియా ప్రభుత్వోద్యోగులు అవస రమైన సౌకర్యాలన్నీ కలుగజేయాలి. ఇలా జరిగితే, కొరతప్రాంతమైన బెంగాల్‌కు మిగు లుప్రాంత మయిన పంజాబు విరివిగా ... కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభ, శక్తివంచన లేకుండా కృషి చేస్తాయి.

బెంగాల్ దేశభక్తులకొకవిన్నపం

బెంగాల్‌లో కాంగ్రెసువాదులు, ముస్లింలీగ్ సభ్యులు, హిందూమహాసభవాదు, కమ్యూని స్టులు కలిసి ఆహారసమస్యను పరిష్కరించ డానికి సాధించిన ఐక్యతను చూచి, యితర రాష్ట్రాల దేశభక్తులు అచ్చెరువొందారు. ప్రజ లకు తిండి పెట్టి పోషించుటకు సాయపడే యీఐక్యతను పార్టీ యెంతో ప్రశంసించింది. కాని, యిటీవల కొందరు ఆహారసంక్షోభాన్ని ఊతగాగొని, తమపార్టీలను బలపరచుకొను టకు, ముఖ్యంగా ముస్లింలీగ్ మంత్రివర్గాన్ని దుమ్మెత్తిపోయుటకు, చేస్తూన్న ప్రయత్నాలు చూస్తే విచారం కలుగుతుంది. మంత్రివర్గం కూడా చేయవలసినదంతా చేయక, అనధికార సంస్థలు — ప్రముఖులు చేసే సహాయంతో సంతృప్తిపడి ఊరుకొంటూంది.

రవీంద్రనాథ టాగూరు పుట్టిన బెంగాల్ గడ్డపై అన్నిపార్టీలు, అందరు దేశభక్తులు కలిసి ఐక్యతతో కరువుబాధితులకు సహాయం చేయవలసిందని భారత కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తూంది. బెంగాల్‌లో సంపూర్ణమైన ఐక్యత ఉన్నప్పుడే, ఇతర రాష్ట్రాలలో అత్య ధికమైన దాతృత్వం, అతివిశాలమైన ఐక్యత, ప్రదర్శించబడతాయి.

లీగ్ మంత్రివర్గానికి హెచ్చరిక

బెంగాల్‌లోని ముస్లింలీగ్ మంత్రివర్గం రాష్ట్రానికంతకూ ఒక ఐక్యకరువు నివారణ కమిటీని నిర్మించి, అందులో అన్నిపార్టీలకు, ప్రభుత్వానికి, ప్రాతినిధ్యం ఉండేలాగు చూడ వలసినదిగా భారతకమ్యూనిస్టుపార్టీ హెచ్చరి స్తోంది. లీగ్ మంత్రివర్గం నిష్కల్మష బుద్ధితో జాతీయ సంస్థలన్నిటి సహకారం పొంది, అనధికారవర్గాల కృషికి నిర్మాణ యుక్తంగా తోడ్పడకపోతే, బెంగాల్ పరిస్థి తులు యింకా విషమించి, ప్రజలు నాశనమై పోతారు. బెంగాల్ సరిహద్దులలో పొంచి కూర్చున్న జపాను హంతకులకు తప్ప మరె వరికీ యీ పరిస్థితులు లాభకరంకాదు.

ఇట్లు,
సెంట్రల్‌కమిటీ,
భారతకమ్యూనిస్టు పార్టీ

★

సెప్టెంబరు 19

"బెంగాల్ కరువునివారణ దినం"

బెంగాల్ ప్రజల్ని కరువు నుండి రక్షిం చడానికి, జపాన్ దాడికి ఆహుతి కాకుండా వారిని కాపాడ డానికి, యీ నెల 19 వ తేదీ ఆదివారంనాడు ఆంధ్రరాష్ట్ర మంతటా ప్రజలు, దేశసేవకులు, కుల- మత- రాజకీయ విభే దాలను పాటించకుండా, ఐక్యతతో "బెంగాల్ కరువు "నివారణ దినం" జరుపవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాం. ఆరోజున అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంస్థల, సేవకులు సంయుక్త సభలు-ఊరేగింపులు జరిపి, ధన, ధాన్యరూపేణ "బెంగాల్ కరువు నివారణనిధి"ని వసూలు చేయవలసిందని కోరుతున్నాం. సాధ్యమై నంత వరకు ధాన్యరూపంలోనే వసూలు చేయడం మంచిది. ధాన్యం బెజవాడ, నిడద వోలు, రాజమండ్రి, తెనాలి, నెల్లూరు సెంట ర్లలో జిల్లా రైతుసంఘ కార్యాలయాలకు చేర్చాలి. ధనం యీక్రింది చిరునామాలలో దేనికో ఒక దానికి పంపాలి;

(1) మహిళా ఆత్మరక్షా సమితి కార్యదర్శిని
13, వెల్లింగ్టన్ స్క్వేర్,
లియో మెమోరియల్‌హాల్, కలకత్తా

(2) కార్యదర్శి, చిట్టగాంగ్ పీపుల్స్
డిఫెన్సు కమిటీ
జె. ఎం. సేన్స్ ఎవెన్యూ; చిట్టగాంగ్.

(3) కార్యదర్శి, బెంగాల్‌రాష్ట్రవిద్యార్థిసంఘం
8/2 భవానిదత్తలేన్; కలకత్తా

(4) కార్యదర్శి, బెంగాల్‌రాష్ట్రకిసాన్‌సభ
249, బౌబజార్ వీధి; కలకత్తా.

ఇట్లు,
చంద్రరాజేశ్వరరావు,
(కార్యదర్శి, ఆంధ్రకమిటీ
భారత కమ్యూనిస్టు పార్టీ)
కడియాలగోపాలరావు,
(అధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం)
తమ్మారెడ్డి సత్యనారాయణ,
(కార్యదర్శి, ఆంధ్రరాష్ట్రవిద్యార్థిసంఘం)

ప్రజాశక్తి చందావివరాలు

సంవత్సర చందా	5—0—0
అర్ధ సంవత్సర చందా	2 8 0
పావు సంవత్సర చందా	1 4 0

★

ఆంధ్రదేశంలో ఆహారసమస్య

పట్టుదలతో పనిచేస్తే ఆహార సంక్షోభం తొలగగలదు

ఆంధ్రదేశంలో కరువు పెద్దమ్మకు కాపురం రాయలసీమ. దాన్ని ఎదుర్కోడానికి రాయలసీమ అంతటా ప్రజలు కృషిచేస్తున్నారు. ఆకలిమంటలకు ఆగలేక, నానా అవస్థలుపడే రాయలసీమలో కూడా తిండిదొంగలయిన వర్తకులు స్వలాభంకోసం ప్రజాకృషికి అడ్డుతగులుతున్నారు.

కంభంతాలూకా (కర్నూలు జిల్లా) లోని కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో వ్యాపారస్తులు రెండు కక్షలుగా విడిపోయారు. ఒకకక్షలో 30 వర్తక కుటుంబాలు, వారి అనుచరులయిన 10 మధ్యతరగతి కుటుంబాలు, రెండో కక్షలో వర్తక కుటుంబాలు 10, వారి అనుచరులైన ఇతర కుటుంబాలు 40. ఇవిగాక ఇతర కుటుంబాలు 288.

ఈ ఉభయపార్టీల సహకారంతో కోఆపరేటివ్‌స్టోర్సును ఏర్పాటుచేసి అక్కడి ఆహారసమస్యను పరిష్కరించాలని స్థానిక కమ్యూనిస్టులు ప్రయత్నించారు.

ఈ ప్రయత్నాలకు రెండవ పార్టీ మొదటి నుంచి సహకారం చేస్తూవచ్చింది; మొదటిది ప్రతికూలంగా ఉంది

మొదటిపార్టీని కలుపుకురావడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమయిన తరువాత, యీ పార్టీకి చెందనివారు, రెండవ పార్టీలోని రైతులు వాటాలు వేసుకొని, స్టోర్సుకోసం మహజరుపెట్టారు దీనికి సుమారు 5 మాసాలవరకు జవాబు రాలేదు.

ఆహారకమిటీ

యీలోగా అక్కడి కమ్యూనిస్టులు గ్రామ ఆహారకమిటీని యేర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరిపారు. గ్రామరెడ్డి, కరణం, ఉపాధ్యాయుడితోను, రెండు కక్షల ప్రతినిధులతోను—మొత్తం 18 మంది సభ్యులతో ఆహారకమిటీని యేర్పాటుచేశారు. ఈకృషికి ఎంతో సహకారం చేసిన గ్రామరెడ్డిగారినే కమిటీకి అధ్యక్షునిగ యెన్నుకొన్నారు. కమిటీ తరఫున ఒక చౌకడిపో పెట్టాలనుకున్నారు. ఇందుకు ధాన్యం యివ్వడానికి వర్తకులు అంగీకరించారు. కాని, స్టాకంతా తమస్వాధీనంలోనే వుంచాలన్నారు దీనినందరూ వ్యతిరేకించారు. గ్రామమునసబుగారే 1000 రూపాయలిచ్చారు. దానితో ధాన్యం కొని, చౌక ధరలకు అమ్ముతున్నారు.

ఈ మునసబుమీద, కమ్యూనిస్టు వర్కర్లమీద తిండిదొంగలయిన వర్తకులు నానా దుష్ప్రచారం చేయడానికి పూనుకున్నారు. కాని ప్రజాసేవకుల కృషిఫలితాన్ని అనుభవిస్తూన్న ప్రజలు ఈ ప్రచారంలో పడలేదు.

ఈలోగా కోఆపరేటివ్‌స్టోర్సు ఏర్పాటును గురించి విచారణ చేయడానికి ఇన్‌స్పెక్టరు గ్రామానికి వచ్చారు. ఆ సమయానికి స్థానిక కమ్యూనిస్టు నాయకుడు అక్కడలేడు. వర్తకులూ ఇన్‌స్పెక్టరు గ్రామమునసబును చూడనీయకుండా తమలో ఒకని ఇంటికి తీసుకెళ్ళి- తామే స్టోర్సుకు షేర్లు వేసుకొని, ఉద్యమం గిట్టుబాటు వెళ్ళి, షేరు మనుపు దాఖలు చేసే సన్నాహంలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకొని కమ్యూనిస్టు వర్కర్లు, మునసబు, ఇతర రైతులు వెళ్ళి దానిని కొట్టించారు. తిండిదొంగ మాత్రమే కాకుండా ఆనవాలు పెట్టేసేలా ఏర్పాటు చేశారు. వెంటనే తిండిదొంగలు ప్లేటుమార్చి- ఈ ఏర్పాటుకు సహకారం చేస్తాం మాని చేశారు. "తగిన ప్రాతినిధ్యం ఇస్తాం చేరండి" అని ఎంత చెప్పినా, వారు వినలేదు. చివరకు తీర్మానం చేసుకొనే కృష్ణంశెట్టిపల్లె, కంచిపల్లె, రాజుపేటలలోని 94 గురు రైతులు కలిసి 755 రూపాయిలు మొత్తం షేర్లు వేసుకున్నారు. ఈవిధంగా ఎప్పటి కప్పుడు ప్రజలు ఐక్య కృషితో ధనాశాపరుల కుతంత్రాలను ఎదుర్కొని ముందుకు సాగారు.

ఇప్పుడు మొత్తం 5000 జనాభాగల 11 గ్రామాలు ఈ స్టోర్సువల్ల జీవిస్తున్నాయి.

కరువు బాధలు

చిత్తూరుజిల్లా ముష్టకూరు ఫిర్కాలో అనేక గ్రామాలలో నిరుడు పంటలు చెడిపోయాయి. రాగి 0-2-0 పంటమాత్రం పండిందనీ, వరి బొత్తిగాలేదని రివెన్యూ అధికారి రాసుకు వెళ్ళాడు. చాలమంది దుంపలు. ఆకులు తిని జీవిస్తున్నారు. ఈపరిస్థితులను తొలగించడానికి తగిన సూచనలను తెలుపుతూ అనేక గ్రామాలనుండి వందలకొలది సంతకాలతో అధికారులకు మహజర్లు పంపించారు.

విశాఖజిల్లాలో, భీమిలి, విశాఖపట్నం, విజయనగరం తాలూకాలలో బియ్యం కరువు హెచ్చుతోంది. దీనికితోడు విశాఖ తాలూకా గంగరాజుపేటలో 90 మంది కలరాతో చనిపోయారు. గ్రామస్తులంతా భయపడి పారిపోయారు. శవాల్ని ఎత్తి వేయించడానికి హెల్తుఆఫీసర్లు వెళ్ళాల్సివచ్చింది.

భీమిలి, విజయనగరాలలో రేషన్ సగానికి సగం తగ్గించివేశారు. 16 వ తేదీన ఒక్కదినమే భీమిలిలో 7 గురు ఆకలిబాధతో చనిపోయినారు. అన్నం వండుకోడానికి బియ్యం దొరక్కపోవడంచేత ఒక మునిసిపల్ వర్కరు (విజయనగరంలో) ఎప్పుడిచ్చిన ఉలవలు దొంగతనం చేశారు.

ఉద్యోగం పోగొట్టుకొని పొట్టచేతపట్టుకొని ఒక అభాగ్యుడు విశాఖపట్నం వీధుల్లో పడిపోతే, ప్రజారక్షణదళ వాలంటీర్లు అతనికి అన్నం పెట్టి చారు. అతనికేమి 'జబ్బు' ని వాలంటీర్లు అడిగితే ఆస్పత్రిలో తనకు 'అన్నమే మందు అని' మరేజబ్బులేదన్నారని తెలియజేశారు.

★

ఆహార కమిటీలు

గన్నవరంతాలూకా (కృష్ణాజిల్లా) ఉంగుటూరు గ్రామంలో స్థానిక రైతు, యువజన సంఘ, కమ్యూనిస్టు పార్టీల కృషి ఫలితంగా ఆహారకమిటీ యేర్పాటుచేశారు. 11 మంది రైతులవద్ద 1046—8—0 వసూలు చేసి 95 బస్తాల ధాన్యాన్నికొన్నారు. 68 కూలీకుటుంబాలకు వడ్డీ లేకుండా 11—0—0 చొప్పున అప్పు యిప్పించారు.

రేపల్లె (గుంటూరుజిల్లా) లో 6 వ తేదీని రేపల్లెతాలూకాఆహారసభ శ్రీ పరుచూరి రామకోటయ్యగారి అధ్యక్షతక్రింద జరిగింది. 40 గ్రామాలనుండి 500 మంది ప్రజలు వచ్చి సభలో పాల్గొన్నారు. వీరిలో ప్లీడర్లు, షాహుకార్లు, ప్రభుత్వోద్యోగులు, రైతులు, కూలీలు, స్త్రీలు వున్నారు.

ఈసభలో 25 మంది సభ్యులతో కూడిన తాలూకా ఆహారకమిటీని యెన్నుకొన్నారు. దీనికి శ్రీ బొప్పూడి కోటయ్యగారిని కన్వీనరుగా యెన్నుకున్నారు. కమిటీని ప్రభుత్వం గుర్తించాలనీ; ప్రజలకు సరిపోగా మిగిలిన ధాన్యాన్నే కమాండీరు చేయాలనీ; షాహుకార్లు కమాండీరింగుకి భయపడి తాలూకా అవసరాలు గుర్తించకుండా ధాన్యాలు ఇతర ప్రాంతాలకు అమ్ముతారని తీర్మానాలుచేశారు.

చిన్న కథ

బొండు మల్లె

కామ్రేడ్ చాగంటి సోమయాజులు

ఊళ్లో పువ్వులకి మంచి ధర ఉన్నది. ఊరికేవుంది మా వెనక పెరడు. మంచిలాభం వస్తుందని మల్లె పెరడు వెయ్యడానికి నిశ్చయించాను

మల్లెలమ్మి డబ్బు చెయ్యడంలో కొంత ప్రపంచాన్ని దోపిడీచెయ్యడముంది. అయినా అదోపిడీ న్యాయంగా కనబడ్డది. ధనికులే—అనగా ప్రజలని దోపిడీజేసి ఐశ్వర్యవంతులయినవాళ్లే నా మల్లెలు కొంటారు. అంచేత నేను దోపిడీ చేస్తున్న వాళ్ళని మల్లెలతో దోపిడీ చేస్తాను.

పెరట్లో గోతులు తవ్వడానికి ఒక కూలివాడి అవసరం వచ్చాడి. నాలుగు రోడ్ల మధ్య కెళితే పొట్ట వెన్ను కంటుకుపోయిన ముసలివాడు యెదురుగా వచ్చాడు.

"పనుందా బాబూ?" అనడిగేడు.

"నువ్వు చెయ్యలేవు" అన్నాను. రెండేసి మూళ్ళలోతుని గోతులు గునపంతో తవ్వాలి. మన్నూ మశానం వాటిలో కెత్తి బొండు మల్లె కుదపలు పాతాలి.

"ఏం పని బాబూ?" అన్నాడు.

"గునపంతో తవ్వాలి."

"తవ్వేస్తాను బాబూ" అన్నాడు. తాత తరమా? ముక్కరమైనవా దైతే అయిదు రోజులు చేస్తాడు. తాత పదిరోజులకైనా చెయ్యలేడు. అతన్ని తీసికెళ్ళడం శుద్ధ దండుగ.

"పోనిస్తూ" అన్నాను.

"పని ఏటో సూడవీయండి. మొత్తాన్ని నేసుకుంటాను. తమకి తోసింది ఇయ్యండి" అన్నాడు. అతని జాలికరమైన మొహంలోకి చూడగానే, యిష్టం లేకపోయినా కాదనలేకపోయాను.

"సరే" అన్నాను. వెంటపడ్డాడు. పని చూసుకొన్నాడు. రూపాయిన్నర అడిగేడు. బలమైనవాడికి అయిదురోజులపని. రూపాయి పావలా ఇవ్వొచ్చు.

"రూపాయి ఇస్తాను" అన్నాను.

"కష్టం సూడండి బాబయ్యా"

"నాతో ఇన్ని బేరాలు లేవు"

"సరే. తమనిత్తం. మద్దేన్నపేళ తమరు ఇడిచిపెట్టేది ఇంత గెంజి పొయ్యండి" అని ప్రాధేయపడ్డాడు.

"పోస్తానులే" అన్నాది నాపెళ్ళాం. చవకగా కుదిరేడని గ్రహించింది కాబట్టి ఆఅభిమానం! ఇంట్లో రోజూ పేరు గంజి వారుతుంది. వీధికాలువలోకి వొదిలిపెడుతున్నదే. తాతకి పోసినవల్ల నష్టంలేదు. సారవంతమైన గంజిని కాలువపాలుచేసి పిప్పిని "అన్నం" అనుకొని నాగరికులం తింటాం.

తాత పదకొండురోజులకిగాని పని పూర్తి చెయ్యలేకపోయాడు. తాతకి నోరూ వాపీలేదు, ఎలాగ చెపితే అలాగ తవ్వేడు. అనుకొన్న ప్రకారం రూపాయి ఇచ్చేను. ఎక్కువ అడుగుతా డనుకొన్నాను. గునుస్తాడనుకొన్నాను. అల్లరిచేస్తా డనుకొన్నాను. ఏమీలేదు. నోరు కదపకండా పట్టుకపోయాడు.

కాని, మర్నాడే పని చెప్పరా? అంటూ వొచ్చాడు.

"మొక్కలకి నీళ్ళుపోస్తావా?" అనడిగేను.

"పోస్తాను" అన్నాడు. నూతులో నీళ్ళు తోడాలి. మోసుకెళ్ళి పొయ్యాలి.

"నెల కేమివ్వమన్నావు?"

"తమ నిత్తం"

"రూపాయిన్నరిస్తాను"

"నిత్తం" అని ఇంకేదో చెప్పబోయాడు.

"ఏంటి తాతా?"

"....ఏటనుగుతాను?........తమ రొగ్గేసినది" అని సనికిసనికి, "గంజినీళ్ళు" అన్నాడు.

తాత కుదురుకున్నాడు. మాకు తేరగా దొరికేడు. తాతకి నోరూవాపీ లేదు. ఏం చెప్పినా చేసేవాడు. చీకటితో వొచ్చేవాడు. చీకటి పడుతుంటే వెళ్ళేవాడు. పగలల్లా ఏదోపనిచేస్తూనే ఉండేవాడు. మధ్యాహ్నం గంజిపోసేవాళ్ళం. తాత గంజిలోకి పిల్లలు దిగవిడిచిన అన్నం కెరళ్ళుకూడా వెళ్ళేవి. తాత నంజుకోడానికి విస్తళ్లలో దిగబెట్టిన కూరలు, పాచి పట్టిన పచ్చళ్ళు వెళ్ళేవి.

నెలజీతం అందుకొన్న మరునాడు తాత మొహం పరమానందంగాఉంది.

"నాదినం తీరుతాదిబాబూ" అని నాతో చెప్పేడు.

"ఏంటి విశేషం తాతా?"

"తమరిచ్చినజీతం నేతులెట్టాను. రేత్రి నాకూతురు పట్టిడన్నం పెట్టింది."

"రోజూ పెట్టడంలేదూ?"

"నేదు బాబూ. తమపాదాలసాచ్చి; తమరింట్లో గంజిమెతుకులు తప్ప కడుపు కింకేటీ నేదు."

నావొళ్ళు కంపించింది.

"తాతా నీకూతురు దగ్గరా ఉన్నావు?"

"చిత్తం"

"కొడుకుల్లేరూ?"

"కొడుకు, దేవోడు సచ్చిపోనాడు. నా నద్దాన్నమై పోనాను. కోడలు ఏరేకాపరం సూసుకొంది"

"కూతురు తిండిపెట్టిందికాదేం?"

"కూతురి[illegible] దరిద్ర దెబ్బసేసిప్పి. తల్లి పిల్ల లందరు సంపులాడి. కేరి జీతమంతా నేతులెట్టినాను. పట్టిన్నం పెట్టింది: ఇంక దినం తీరుతాది" అన్నాడు.

ఆరోజునుంచి తాత మాయింట్లో మనిషి అయిపోయాడు. తాతమీద యింటిల్లిపాదికి జాలికలిగింది. ఇంత అన్నంకూడా వేసి అదరిస్తున్నారు.

మల్లెలు మొగ్గలు తొడిగేయి. మొగ్గలు అమ్మడం ఆరంభించేము. మధ్యాహ్నం బుట్టలోపట్టికెళ్ళి తాతే అమ్ముకొచ్చేవాడు. సోలడు మొగ్గలు అణా. బుట్టెడు మొగ్గలయేవి. ఒకనాడు ఐదురూపాయిల మూడణాల మొగ్గలయేయి. ఒకనాడు నాలుగు రూపాయిల పద్నాలుగణాలు వొచ్చేయి.

మల్లెలు రెండు విడతలు పూశాయి. తోటవల్ల అరవైమూడు రూపాయిల రెండణాలు లాభంవచ్చింది. దాగరంత దొడ్డికి తాతజీతం పోను ఆ లాభం వచ్చింది. నేను చవుగ్గా మొగ్గలమ్మేకాను. బొండుమల్లెలు సోల అణా ఏం? నేనన్నా కొందరు అణాన్నరైనా చెయ్యవలసింది. తెలిసిందికాదు.

వృద్ధి అయిన తరువాత మల్లెతోట ఎంతో నకదాచేసింది. నా (మిగతా 7 వ పేజీలో)

రాయలసీమలో కరువు నివారణకు ప్రజాసేవకుల కృషి

చిత్తూరుజిల్లాయందలి మదనపల్లి, పుంగనూరుతాలూకాలలో గత సంవత్సరం పైర్లు పూర్తిగాను, చిత్తూరు-చంద్రగిరితాలూకాలలో మూడువంతులు, చెడిపోవడంవల్ల సుమారు ఒకనెలగా గ్రామాలలోని రైతులు తింటానికి గింజలులేక, చేయటానికి పనులులేక, అవస్థ పడుతున్నారు. రైతులు—కూలీలు అడవులకు పోయి, బలుసాకు, కొనగంటిఆకు, గేదారి ఆకు, కలమంద, గొట్టిగెడ్డలు, అడివిగెనుసు, వగయిరాలు తెచ్చుకొని, ఉడకబెట్టి తింటున్నారు. ఈచెత్త-చెదారం తినుటవల్ల నెత్తురు భేదులు వస్తున్నాయి. కట్టుబావిలో 8 మంది యీవిధంగా చనిపోయారు. దాదినాయని దొడ్డిగొ 5 గురు పిల్లలు మరణించారు. ఏలూరివాళ్ళపల్లెలో ఒక స్త్రీ కొన్నిరోజులుగా పస్తుపడి వుండి, బిడ్డలతోసహా బావిలో పడి మరణించింది.

జిల్లారైతుసంఘ కృషి

ఇట్టి దారుణ పరిస్థితులనుండి ప్రజల్ని రక్షించడానికి జిల్లారైతుసంఘం తీవ్రంగా కృషి చేసింది. చంబకూరు, పెంచుపాడు, మాలపాడు, వగైరా గ్రామాలలో ఆహార కమిటీలు స్థాపించబడ్డాయి. చంబకూరు, పెంచుపాడు గ్రామాలలో పెద్దరైతుల వద్దనున్న ధాన్యాన్ని పుట్టి రు 20 తక్కువ ధరతోకొని, మార్కెటు రేటుకంటె 1 శేరు ధాన్యం (రాగులు) ఎక్కువగా బీదలకు అమ్మటకు యేర్పాటు జరిగింది. గత మాసం 25 వ తేదీన రైతులు-కూలీలు సుమారు 300 మంది మదనపల్లె సబ్‌కలెక్టరువద్దకు రైతుసంఘ యాజమాన్యాన డెప్యుటేషన్ వెళ్ళి తమ కష్టాలను తెలియజేసుకున్నారు. ఆర్. నరసింహారెడ్డి, ఆర్. ఎం. రత్నం, కె. సుబ్బారావు, సి. శ్రీనివాసరావు గారలు డెప్యుటేషనుకు నాయకత్వం వహించారు. అయితే, సబ్‌కలెక్టరు సరియైన సమాధాన మీయలేదు. దీనితో రైతు సంఘం నిరుత్సాహ పడలేదు. ప్రభుత్వం యీ కరువు ప్రాంతాలకు ధాన్యం చౌకగా సప్లయిచేసేటంతవరకు పెద్ద రైతుల వద్ద ధాన్యం వసూలుచేసి చౌకగా పేదలకు అమ్మేయేర్పాట్లు చేస్తున్నారు.

మేనెలలో కురిసిన వర్షాలవల్ల చెరువుల క్రింది పల్లంలో మొత్తం సాగుచేశారు. కాని, ఆ చెరువులలో నేడు నీరులేక, వరి (పల్లపు పైరు) పూర్తిగా ఎండిపోతూంది. రాగి (మెట్ట పైరు) 9 అంగుళాల పంటతో నిలచి, నిలువునా ఎండిపోతూంది. ప్రభుత్వం యీ పరిస్థితులన్నీ గమనించి, పై గ్రామాలలో ప్రతి గ్రామానికి ఒక చౌకడిపో చొప్పున ఏర్పాటు చేయాలి. ఆహార కమిటీల సహకారంతో ప్రజలందరికీ రేషనింగ్ ప్రకారం అమ్మేటట్లు చూడాలి.

కరువుక్యాంపులలో ప్రజాసేవకులు

అనంతపురంజిల్లా యందలి 26 కరువు నివారణ క్యాంపులలో దాదాపు 1 లక్ష 30 వేల మంది కూలీలు, పనిచేస్తున్నారు. వీరిపట్ల మేస్త్రీలు, కోల్కారులు చేసే అక్రమాలను అరికట్టుటకు, కరువు బాధితులకు సహాయం చేయుటకు, అన్ని పార్టీలవారూ- కాంగ్రెసు, ముస్లింలీగు, కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, జస్టిసుపార్టీ, వగైరా- ఏపార్టీకి చెందని ప్రముఖులూ, కలిసి జిల్లా క్షామనివారణ కమిటీని స్థాపించారు. ఉరవకొండ, యాడికి, శెనగలగూడూరులలో స్థానిక కమిటీ లేర్పడ్డాయి. ఈ కమిటీలు కలెక్టరు మొదలైన పై వుద్యోగస్తులవద్దకు డెప్యుటేషన్లు తీసుకువెళ్ళి, కూలీలకు కొన్ని కొన్ని సదుపాయాలను కల్పించాయి. కాని, కొందరు ఛార్జి ఆఫీసర్లు కమిటీ సభ్యుల్ని క్యాంపులలోకి రానీయనందున అంతరాయం కలుగుతోంది. రాష్ట్ర రైతుసంఘంవారు పంపిన వాలంటీర్లు కరువు క్యాంపులలో స్వయంగా కూలీల యిబ్బందుల్ని తొలగించడానికి పనిచేస్తూ, మిగతా వాటినిగురించి కమిటీకి తెలియజేస్తూ సహాయ పడుతున్నారు.

దొంగకొలతలు [illegible]

గడేహోతురు క్యాంపుకు అనుబంధించబడిన స్టోరులో కూలీలకు ధాన్యం కొలిచేటప్పుడు తప్పుడు కొలతలు కొలిచి, కొంత మిగుల్చుకోవడం పరిపాటయింది. ప్రతిరోజు గ్యాంగులకు కొంత ధాన్యం తక్కువఅయేది. 26-8-43 వ తేదీని ఆ గ్రామ రైతుసంఘ కార్యదర్శి అగు కామ్రేడ్ జి. గోవిందప్పకు యీ మోసాన్ని గురించి ఆచోకీ తెలిసింది. వెంటనే అతడు ధాన్యం స్టోరుకుపోయి, నాలుగైదు మూటలను కొలిపించి చూడగా, నేరం ఋజువైంది. ఈ విషయాన్ని అతడు ఛార్జి ఆఫీసరుతో చెప్పగా, ఛార్జీ ఆఫీసరు స్టోరుకు వచ్చి పరీక్షించినప్పుడు యీ మోసం ప్రత్యక్షంగా వెల్లడి అయింది. అయినప్పటికీ, వెంటనే ఎట్టి చర్య తీసుకోనందున, యీ అన్యాయం కొనసాగుతూనేఉంది. వారం రోజులు చూచి, గ్రామ రైతుసంఘం వారు జిల్లా కలెక్టరుకు- ఎస్. డి. ఓ. కు ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. ఛార్జి ఆఫీసరుకు యీ విషయం తెలిసి, స్థానిక కామ్రేడ్సును పిలిపించి, పై అన్యాయాన్ని అరికట్టుతానని వాగ్దానం చేశాడు. అప్పటినుండీ ధాన్యం సక్రమంగా కొలుస్తున్నారు.

ఇంతవరకు జిల్లా కరువునివారణ కమిటీకి ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం ద్వారా వచ్చిన మొత్తంలో, రు.1500 చీరలు కొనుటకు ఖర్చుచేశారు.వాటిని బుక్కపట్నంక్యాంపుకో పంచబోతున్నారు. రు. 500 చిన్న పిల్లల అంగీలకు, రు. 300 శిశువుల అముదానికి, ప్రత్యేకించబడ్డాయి. దాదాపు 2000 పాతగుడ్డలు కూలీలకు పంచిపెట్టబడ్డాయి. ఆంధ్ర మహాసభవారు యేర్పరచిన జిల్లా రిలీఫ్‌కమిటీ కూలీల గుడ్డలకు రు. 7000, ఒక నిర్మాణ సంస్థను నిర్మించుటకు రు. 3000, నెలకు రు. 125 చొప్పున మందులకు, వినియోగించాలని తీర్మానించింది. పెనుగొండ డివిజన్ కరువు నివారణ కమిటీవారు కూడా పిల్లలకు కొన్నిగుడ్డలు పంచారు.

ప్రజాసేవకులు యీవిధంగా రాయలసీమ కరువు నివారణకు తమ యావచ్ఛక్తినీ వినియోగిస్తూంటే, ప్రభుత్వం కూడా వారి సహకారం తీసుకొంటూ, వారిచ్చే ఆచరణయోగ్యమగు సూచనలను వెంట వెంటనే అమలు పరచవలసిందని కోరుతున్నాం.

[illegible]

చిత్తూరు జిల్లాలో పుత్తూరు తాలూకాకు చెందిన గంగిరెడ్డిపల్లె గ్రామంలో 8-9-43 వ తేదీని రైతులంతా సమావేశమై, ఆహారసమస్యను పరిష్కరించుటకు స్వయంగా పంట కాలువను మరమ్మతు చేసుకోవాలని తీర్మానించుకొన్నారు. దానికయిన ఖర్చులు భూమిశిస్తునుండి మినహాయించి యిస్తామని అది అంగీకరించవలసిందని దేవస్థానం కమీషనరును, జిల్లాకలెక్టరును, కోరుతూ పిటీషనులు పెట్టుకున్నారు, చౌకధాన్యపు కొట్టును తెరచి పేదలకు సహాయం చేయాలని కూడా నిశ్చయించుకొని, ఒక ఆహారకమిటీని యెన్నుకున్నారు (అధ్యక్షులు: పి. వీరారెడ్డి; కార్యదర్శి: క. చెంగారెడ్డి.)

వినుకొండ కరువుపరిస్థితి

ఈమధ్య ఓబన్నపాలెం ప్రాంతాలలో షావుకార్లు ధాన్యం అమ్మకమే కట్టివేయడంవల్ల, పెరుమాళ్లపల్లె, జంగాలపల్లె, ఓబన్నపాలెం, గ్రామ ప్రజలు ఆకలికి ఆగలేక, ఆదికాలపు పద్ధతులతో డప్పులు వాయించుకుంటూ అందరినీ పిలిచి, దోపిడీచేశారు. ఈ పరిస్థితుల్ని చక్కబరచడానికి వినుకొండ వర్తకులు మేల్కొని, ఒక చౌక అంగడి తెరిచారు. గోనుగుంట్ల శ్రీరామలక్ష్మయ్యగారు యిప్పటికి నెలరోజులనుండి దినమునకు అరబస్తారాగుల చొప్పున జావకాయించి, 300 మంది అన్నాతురులకు ఆకలి తీరుస్తున్నారు.

ఐక్యతవల్ల ఏది సాధ్యంకాదు?

కృష్ణాజిల్లాలో కాటూరు నివారు రాజుపేట గ్రామానికి అనుకొని ఒక కమ్యూనల్ పోరంబోక ఉంది. ఇది శ్మశానానికి, బట్టలుదకడానికి, వేసవిలో బళ్లరహదారీకి, ఎక్కువగా ఉపయోగించబడుతూంది. ఇది తప్ప మరెచ్చటా బెత్తెడు స్థలంలేదు. ఎస్టేటు జమీందారుగారు పట్టాలిచ్చారనేకారణంతో [illegible] ఎస్టేటు నౌకర్లు సర్వోపయోగమైన యీపోరంబోకను ఊడ్చడానికి (నాటు వేయడానికి) వచ్చారు. స్థానిక రైతులు వారిని ఆటంకపరచారు. దానితో నౌకర్లు, మునసబు కలసి పోలీసులకు తప్పుడు రిపోర్టులు పంపించారు. హెడ్‌కాన్‌స్టబులు, మునసబువచ్చి, రైతుల్ని బెదరించారు. రైతులు లొంగలేదు: రైతులు ఎదురుతిరిగినట్లు మళ్ళీ ఆధార రహితమైన రిపోర్టులు వెళ్ళాయి. సబ్‌ఇన్‌స్పెక్టరు, పోలీసులు విచారణచేయడానికి రాగా, గ్రామ రైతుసంఘం తరపున 15 గురు వర్కర్లు రాజుపేట వెళ్ళారు. ఎస్టేటు నౌకర్లవద్ద పోలీసులు స్టేటుమెంట్లు తీసుకున్నారు. మధ్యవర్తులుగా [illegible] మన్నారు. వారు కమ్యూనిస్టులు కాబట్టి పనికి రాదంటూ మునసబు [illegible] యారు. ఈ అక్రమాలన్నిటినీ గ్రామరైతు సంఘంపై అధికార్లకు తెలియజేయగా, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు విచారణచేసి, ఎస్టేట్ నౌకర్లతో యిలాచెప్పారు: "ఇది కమ్యూనల్ పోరంబోక. జమీందారు పట్టాయివ్వవచ్చు; మీరు మాత్రం కలెక్టరు అనుమతి లేనిదే యిందులో ప్రవేశించరాదు."

ఏలూరుతాలూకాలో దెందులూరు నివారు అప్పారావుపాలెంలో ఒక పెద్ద రైతువల్ల వ్యవసాయకూలీలు రెండు పార్టీలుగా చీలిపోయి, గ్రామైక్యత విచ్ఛిన్నమైయున్న పరిస్థితులలో తాలూకా వ్యవసాయకూలీసంఘ ఆర్గనైజరు గ్రామయువకుల సహాయంతో ఆ ఉభయ పార్టీలమధ్య ఐక్యతను సమకూర్చి, [illegible] తత్ఫలితంగా యిరుపక్షాలుకలిసి 20 యకరాల బంజరును సమిష్టిగాసాగుచేస్తున్నారు.

ఇలాగే, గుడివాడతాలూకా వెన్ననపూడి గ్రామంలో వ్యవసాయకూలీలలో 5 సంవత్సరాలుగా పార్టీలు బలపడి యుండడంవల్ల ఆ గ్రామంలోని షావుకారు కూలీలకు బాకీ యున్న సొమ్మును యివ్వక కాలయాపన చేస్తూ వచ్చాడు. కూలీసంఘ వర్కర్లు ఆ గ్రామానికవెళ్లి, తగాదాను పరిష్కరించడంవల్ల, షావుకారునుండి రు. 270 వసూలు చేయబడింది. ఇప్పుడు ఆ గ్రామంలో కూలీసంఘం, రైతుసంఘం, యువజనసంఘం, ప్రజారక్షణదళం, బాలసంఘం, మహిళాసంఘం యేర్పడి, గ్రామావసరాలను, రాయలసీమనిధివంటి ప్రజోపయోగ కార్యాలను, పాటుపడుతున్నాయి.

ఒంగోలు తాలూకా కొత్తపట్నం గ్రామంలో, ప్రజారక్షణదళంవారి జాగరూకతవల్ల, తహసిల్దారు యిచ్చిన సహాయంవల్ల, 70 పెద్ద బస్తాలు, 10 చిన్న బస్తాలు అమ్మోనియా సల్ఫేట్ వ్యాపారస్తులవద్ద పట్టుబడింది. కలెక్టరు అనుమతి వచ్చేవరకు ఆ సరకును అమ్మవద్దని వ్యాపారస్తులవద్ద స్టేట్‌మెంట్లు తీసుకొన్నారు.

సెప్టెంబరు 19 ని

కరువునిధిని వసూలు చేయండి!

భారత దేశమంతటిలోను బెంగాల్ వరి యెక్కువగా పండే రాష్ట్రాలలో ఒకటి. అట్టి బెంగాల్‌లోనే, నేడు ప్రజలు దిక్కులేని పక్షులై, ఆకలిబాధకోర్వలేక, వర్ణించలేని బాధలు పడుతున్నారంటే, నమ్ముటకు వీలు లేకుండావుంది. కలకత్తా వీధులలో ఆకలివల్ల మరణించినవారి భయంకర దృశ్యాలు చూస్తే, అక్కడ ఆహార సంక్షోభం యెంత విషమరూపందాల్చిందో ఊహించుకొనవచ్చు. ఇట్టి పరిస్థితులలో, దేశభక్తిగల ప్రతి భారతీయుడు తన యావచ్ఛక్తి వినియోగించి, బెంగాల్‌ప్రజల్ని మృత్యుముఖంనుండి రక్షించడం తన పవిత్ర ధర్మంగా భావించవద్దా? అని ప్రశ్నిస్తున్నాను....

ఆంధ్రదేశంలో రైతుసంఘంవారు, విద్యార్థి సంఘంవారు, కమ్యూనిస్టుపార్టీ కలిసి సెప్టెంబరు 19 వ తేదీనాడు బెంగాల్ కరువు నివారణ నిధికి వసూలుచేయుటకిచ్చిన హెచ్చరిక ఆశాజనకంగా ఉంది. ఆకలి అందరికీ సమానం. దానికి విచక్షణలంటూ లేవు. కాబట్టి కుల - మత - సాంఘిక-రాజకీయ విభేదాలను పాటించకుండా, అంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ ఆ రోజున విశాల హృదయంతో ధన-ధాన్యరూపేణ నిధికి విరివిగా సహాయం చేయ[illegible] ర్థము చేసేకృషి విజయవంతమవుతుందని ఆశిస్తున్నాను.అంధ్రిలలో ఉన్న ఉదారస్వభావం 19వ తేదీని వృథాకాదనివిశ్వసిస్తున్నాను,

— రుక్మిణి లక్ష్మీపతి,

ఎం. ఎల్. ఏ.

(మాజీ ఎసెంబ్లీ డెప్యూటీ స్పీకర్)

* * *

బంగాళా దేశంలోని మన సోదర సోదరీమణులు ఆకలి మంటలకు ఆహుతి అవుతున్నారనే దారుణ వార్తలు మనకు నిరంతరము పత్రికాముఖమున వస్తున్నవి. అనేకులు అనేకవిధములుగా అన్నార్తులైన వంగదేశస్థులను ఆదరించుటకు ప్రయత్నించుచున్నారు. ఆంధ్ర దేశంకూడా తన దాతృత్వాను నిర్వహింపవలని యున్నది. రాయలసీమలోని క్షామమువల్ల యీ దరిద్రతాబాధ యెంత ఘోరంగా మనలను పీడిస్తూందో ఆంధ్ర దేశీయులకు అనుభవమే. కాబట్టి, ఆంధ్ర దేశంలోని స్త్రీ పురుషులెల్లరు, శక్తివంచనలేకుండా, కుల, మత, రాజకీయ విభేదములు పాటింపక యీ నెల 19 వ తేదీని బెంగాల్ కరువు నివారణ నిధిని వసూలుని, తమ విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చగోరుచున్నాను.

బి. ఎస్. మూర్తి,

ఎం. ఎల్. ఏ.

(మాజీ పార్లమెంటరీ కార్యదర్శి)

కార్మికలోకం

ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ పనివారు నాలుగు నెలల క్రిందట యూనియన్ పెట్టుకున్నారు. దీనిని సహించలేక యజమానులు 5 గురు కార్మికులను పనిలోనుంచితీసివేశారు. ఈ చర్య కార్మికుల క్షేమానికి భంగకరమైనా ప్రస్తుత పరిస్థితులలో పంచదార పరిశ్రమ. ప్రాధాన్యత గుర్తించి, కార్మికులు ఉత్పత్తికి భంగం రాకుండా పనిసాగిస్తున్నారు.

కాని యజమానుల ప్రవర్తన కార్మికుల వైఖరికి భిన్నంగావుంది. కార్మికు లెంత ఆందోళన చేసినా, ఆఅయిదుగురిని ఇంత వరకు తిరిగి పనిలోకి తీసికోలేదు సరికదా - కార్మికులను యూనియన్‌తో సంబంధం వదలుకోమని కొత్తగా నిర్బంధపరుస్తున్నారు. ఈ నిర్బంధం కార్మికులలో, తీవ్రమైన అసంతృప్తిని కలిగించుతూంది. మొత్తంమీద యజమానుల ప్రవర్తన పంచదార ఉత్పత్తికి భంగకరంగా ఉంది. ఈ పరిశ్రమయొక్క ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రభుత్వం తగినచర్య తీసుకోవాలి. ప్రజలుకూడా ఈ విషయంలో కార్మికులకు పూర్తి సహకారం చేయ్యాలి. కార్మికులు తమ యూనియన్‌ను బలపరుచుకొని, ప్రజల సానుభూతి సహకారాలతో యజమానుల కుతంత్రాలను నిష్ప్రయోజనం చేసి, పంచదార ఉత్పత్తిని అధికతరం చేయడానికి కృషిచేయాలి.

అజంజాహిమిల్లు కార్మికుల విజయం

ఓరంగల్లు (నైజాం) లో ప్రసిద్ధికెక్కిన బట్టలమిల్లు అజంజాహిమిల్లు. అందులో 4000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అంతవరకు అనుభవిస్తున్న ప్రాధమిక హక్కులను యజమానులు రద్దుచేయడంవల్ల కార్మికులు తమ కనీసపు కోర్కెలను తెలియపరచి, గతమాసం 8 వ తేదీని సమ్మెచేశారు. వెంటనే యజమానులు దిగివచ్చి, పదిరోజుల్లో కార్మికుల కోర్కెలకు సమాధానం చెబుతామని వాగ్దానంచేశారు. కార్మికులు సమ్మెను విరమించి పనిలోకి వెళ్ళారు. తమ శక్తినంతటిని సంఘటితపరచుకోడానికి యూనియన్ ఏర్పరచుకున్నారు. దీనికి ఫజల్‌హుసేన్ గారు అధ్యక్షులు; సమ్మద్ రజినీ, రామనాధంగార్లు కార్యదర్శులు. కార్మికులు తమ కోర్కెలను యూనియన్ తరపున 2000 సంతకాలతో అధికారుల కొక మహజరు పంపారు. కాని, అధికారులు గడువునాటికి కార్మికుల కోర్కెలను నిరాకరించారు.

ఈ బట్టల కరువు రోజుల్లో ఉత్పత్తియొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించిన కార్మికులు ఈ సారి సమ్మె చేయక, పని సాగిస్తూనే ప్రజల సానుభూతి సహకారాలతో తమకోర్కెలనుసాధింప నిశ్చయించారు. అదే సమయంలో యూనియన్ను బాగా బలపరచుకున్నారు.

యజమానులు, స్వార్ధపరులయిన కొందరు నాయకులు, యూనియన్ను విచ్ఛిన్నం చేయడానికి చేసిన కుట్రలనన్నిటిని యూనియన్ కరపత్రాలద్వారా, గ్రూపు మీటింగుల ద్వారా బట్టబయలుచేసి కార్మికుల సంఘశక్తిని కాపాడింది. తమ కుతంత్రాలన్ని భగ్నమవడంవల్ల, ప్రజాభిప్రాయం హెచ్చుడంవల్ల యజమానులు కొద్ది మినహాయింపులతో యీక్రింది కోర్కెలను అంగీకరించారు.

—ప్రతి కార్మికునకు 3 నెలల కొకసారి 5-0-0 బట్ట. చవుకధరకు ఇవ్వబడును.

—ప్రతి కార్మికునికి జీతంలో సగానికి జీవితావసర వస్తువు లివ్వబడును.

—ప్రతి కార్మికునకు నెలకు 12-0-0 బియ్యం ఇవ్వబడును.

—ముతకబియ్యం 1-0-0 కి 4½ సేర్లు, జొన్నలు 8 సేర్లు, సన్నబియ్యం, గోధుమలు వగైరా బజారు ధరకు ఇవ్వబడును.

కార్మిక సభ్యత్వం ఇప్పటికి 700 కు పెరిగింది. అధికారులు మహమ్మదాలీ అనే ఉద్యోగిని ఇటీవల అకారణంగా తొలగించారు. అతనిని తిరిగి పనిలో చేర్చుకోవాలని కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

చుండూరి వెంకటరెడ్డి ఫౌండ్రీ సమస్య

తన ఫౌండ్రి కార్మికులు యూనియన్ పెట్టుకున్నారనే కసితో, పనిలేదనే మిషమీద చుండూరి వెంకటరెడ్డి (బెజవాడ) వందమంది కార్మికులను నిరుద్యోగులనుచేయడం అందరెరిగిన విషయం. అడగబోయిన వాళ్ళందరితోను, ఫౌండ్రీలో "ఇప్పుడు పని తగ్గిపోయింది. అందుకే తీసేశానుగాని, మరో కారణంచేత కాద,"ని రెడ్డిగారు సమాధానం చెప్పారు. కాని, ఈవందమందిని తీసివేయడానికి ముందుగానే వారిస్థానంలో ఉంచడంకోసం 81 మంది కార్మికులను తెచ్చి సిద్ధంగా ఉంచాడని రూఢిగా తెలిసింది. అంతేగాకుండా కార్మికులఐక్యతను విచ్ఛిన్నంచేయడానికి రెడ్డి తాబేదార్లు అవలంబిస్తున్నయుక్తుల్లో ఒకటేమిటంటే - తీసివేసిన వందమందిలో ఒక్కొక్కరి దగ్గరకు వెళ్ళి, "నీకు పనిఇస్తాము - తక్కినవాళ్ళతో సంబంధం వదలుకొనిరా" అని వాళ్లను బుట్టలో వేసుకోడానికి ప్రయత్నించడం. అందరితో చెబుతూన్నట్లు ఫౌండ్రీలోపనిలేకపోవటమే నిజమైనట్లయితే, వీళ్లకు పనిఇస్తాననడంలోను, ఆ 81 మందిని చేర్చుకోవడంలోను అర్ధమేమిటి? పనిలేదు అనటం నిజంకాదు. కార్మికులమీద కసి తీర్చుకోవాలనే ఉద్దేశంతో రెడ్డి, అతని తాబేదార్లు ఒక ముఖ్య పరిశ్రమకు దెబ్బకొడుతున్నారు. ఈ పరిశ్రమకు అంతరాయం కలుగకుండా కొనసాగించడంకోసం కార్మికులుతీవ్రచర్య కు పాల్పడకుండా అన్నివిధాల ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వివిధ ప్రాంతాలనుండి 20 వేల సంతకాలతో మద్రాసు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మహజ పంపారు.

ఈకోర్కెను బలపరుస్తూ, కార్మికులపట్ల సానుభూతి తెలుపుతూ యం. యస్. యం. రైల్వే పనివారలసంఘం బెజవాడ బ్రాంచి, బెజవాడ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్, ఏలూరు వర్తక గుమాస్తాలసంఘం, ఏలూరు మునిసిపల్‌వర్కర్సుయూనియన్, నందిగామ విద్యార్థిసంఘం, కోలవెన్ను యువజనసంఘం వగైరాలు సభలు, తీర్మానాలు జరిపాయి. అనేక ప్రాంతాలలో కార్మికుల సహాయంకోసం ధనం వసూలుచేసి పంపారు. ఈ విధంగా 10-8-43 నుంచి 10-9-43 వరకు వసూలయినది 498—10—7.

ఇందులో ఇదే సమయంలో

తీసివేయబడ్డ కార్మికుల కిచ్చినది	385-13-0
12 వేల కరపత్రాల కయినఖర్చు	66- 0-0
ప్రయాణాలకు	40- 0-0
ఇతర ఖర్చులు	4- 8-0
	496- 5-0
నిలవ	2- 5-7

ఈ ఫౌండరీ ఉత్పత్తి సాగిస్తూ వుండడం చాల అవసరం. కాబట్టి కార్మికులు నూటికి నూరుపాళ్ళు తమ సంఘశక్తిని బలపరచుకొని, ప్రజల సహకారంతో రెడ్డిగారి పన్నాగాలను భగ్నంచేసి విజయం సాధించాలి.

కృష్ణాజిల్లా విద్యార్థి మహాసభ

గతమాసం 28 వ తేదీ సాయంత్రం పామర్రులో 6 వ కృష్ణా జిల్లా విద్యార్థి మహాసభ జరిగింది. ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సంఘ కార్యదర్శి, కామ్రేడ్ తమ్మారెడ్డి సత్యనారాయణ మహాసభకు అధ్యక్షత వహించారు. కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు సభను ప్రారంభించారు.

స్థానిక సంఘాలనుంచి మొత్తం 201 మంది ప్రతినిధులు మహాసభకు వచ్చారు. వీరిలో 7 గురు స్త్రీ ప్రతినిధులు.

28 వ తేదీ ఉదయం ఆటల పోటీలు జరిగిన తరువాత మధ్యాహ్నం ప్రతినిధుల సమావేశం జరిగింది. జిల్లా విద్యార్థి సంఘ రిపోర్టును, విద్యార్థుల కోర్కెలనుగురించి, వైజ్ఞానిక కార్యక్రమాన్నిగురించి, రాజకీయ పరిస్థితులనుగురించి తీర్మానాలు చర్చించబడి, ఆమోదింపబడ్డాయి. లా, ఇంజనీరింగు సెక్షనులను కూడా ప్రారంభించడానికి నిశ్చయించినందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులను అభినందిస్తూ ఒకతీర్మానం చేశారు. రాయలసీమను కూడ ఈవిశ్వవిద్యాలయంలోనే చేర్చాలని మరో తీర్మానం. ఢక్కాలో కామ్రేడ్ చక్రవర్తిని హత్య చేసిన పంచమాంగదళం వారిచర్యను ఖండిస్తూ ఒకతీర్మానం; బొంబాయి విద్యార్థిసంఘ ఆఫీసును పంచమాంగదళం నుండి కాపాడిన విద్యార్థులను అభినందిస్తూ మరో తీర్మానం చేశారు.

రెండోరోజు ఉదయం స్థానికసంఘ కార్యదర్శులు రిపోర్టు లిచ్చారు. ఇప్పటికి జిల్లా మొత్తంమీద 3355 మంది సభ్యు లున్నట్లు తెలియజేశారు. మధ్యాహ్నం 24 దళాలు విజ్ఞానప్రచారక పద్ధతుల ప్రదర్శనలో పోటీ చేశాయి. చల్లపల్లిదళం ప్రథమ బహుమతి పొందింది.

సాయంత్రం మహాసభ జరిగింది. విద్యార్థులు, యువకులు చుట్టు ప్రక్కల ప్రజలు, కలసి 3000 మంది సభకువచ్చారు. జిల్లా విద్యార్థిసంఘ కార్యదర్శి కాట్రగడ్డ వెంకటప్పయ్యగారు పతాకోత్సవం జరిపారు. స్వాతంత్ర్యం, శాంతి, అభ్యుదయాశయాలతో ప్రజ్వలిస్తున్న ఈపతాకంక్రింద విద్యార్థులు నూటికి నూరు మంది సమీకరించ బడిననాడే విద్యార్థి హక్కులను కాపాడగలమనీ, దేశ స్వాతంత్ర్య సంపాదనలో తగినపాత్ర నిర్వహింప గలమనీ వెంకటప్పయ్య ఉద్బోధించారు.

తరువాత చండ్ర రాజేశ్వరరావు మహాసభనుప్రారంభిస్తూ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు. మనదేశం ఫాసిస్టు సామ్రాజ్యవాదుల చేతుల్లో పడకుండా దేశ రక్షణకై ఐక్యతతో పనిచేయుటద్వారానే దేశం సుస్థిర స్వాతంత్ర్యాన్ని సంపాదించగలదని వివరించారు. రైతులు, కార్మికులు అధికోత్పత్తి చేయుటద్వారాను, విద్యార్థులు విద్యాలయాలను కాపాడుకొనుటద్వారాను, తమ ప్రజలకు అవసరమయిన సహాయం చేయడమే కాకుండా, స్వాతంత్ర్యసాధనకు తోడ్పడగలరని హెచ్చరించారు.

తమ్మారెడ్డి సత్యనారాయణగారు తన అధ్యక్షోపన్యాసంలో, అన్ని రాజకీయాభిప్రాయాలవారు విద్యార్థిసంఘంలోచేరి, తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చుకోవచ్చునన్నారు. ఇది ప్రజాస్వామిక సంస్థ అన్నారు. విద్యార్థులలో చీలికలు లేకుండాచేసి ఐక్యతను కాపాడుకోవాలని, ఆ విధంగానే విద్యార్థి హక్కులను కాపాడుకోగలమని చెప్పారు.

వీరి ఉపన్యాసంతో సభ ముగిసింది.

అవీ - ఇవీ

కాగితం, కిరసనాయిల్ సప్లయికోసం విద్యార్థులువివిధప్రాంతాలలోకృషిచేస్తున్నారు. బాపట్లలో విద్యార్థి సంఘ ఆందోళన ఫలితంగా ఏ. బి. యం. ట్రైయినింగుస్కూలులో సీనియర్ విద్యార్థులకు 15 రోజులకు ఒక సీసా చొప్పున కిరోసిన్ ఇవ్వడానికి స్కూలు అధికారు లంగీకరించారు. కాగితంకోసం మద్రాసు సెంట్రల్ కో-ఆపరేటివ్‌స్టోర్సుకు రాశారు. బోర్డు హైస్కూలు విద్యార్థిసంఘం, హెడ్‌మాస్టర్ సిఫారసుతో తహసిల్దారుకు మహజరుపంపడంకోసం, ప్రతిక్లాసునుంచి ప్రతినిధులను తీసుకొని హెడ్‌మాస్టరు దగ్గరకు డెప్యుటేషన్ తీసుకువెళ్లింది. కిరసనాయిల్‌కోసం ఎక్కువగా బాధపడుతున్న విద్యార్థులఅప్లికేషన్లను తానుతప్పకసిఫారసుచేస్తాననివారన్నారు.

తిరువూరులో విద్యార్థులు జరిపిన కృషికి తల్లిదండ్రులు, హెడ్మాస్టరు ఎంతో సాయం చేశారు. ఈ ఐక్య ఆందోళన ఫలితంగా 10 రీముల కాగితం, నెలకు రెండు డబ్బాల కిరసనాయిలు అధికారులు సప్లయి చేస్తున్నారు. కాని విద్యార్థులందరికి నెలకు 10 డబ్బాలు కావలసివుంటుంది. ఈ ఎక్కువసప్లయికోసం హెడ్మాస్టరు తోడ్పాటుతో కృషిచేయడానికి విద్యార్థులు నిశ్చయించారు.

ఆటల పోటీలు

గుంటూరుజిల్లా యువజనసంఘ ఆటల క్యాంపు గత నెల 14 నుండి 21 వరకు రేపల్లె తాలూకా. వెల్లటూరులో జరిగినది. క్యాంపుకు వివిధ తాలూకాలనుండి 14 మంది, పశ్చిమగోదావరి నుండి 3 రు మొత్తం 17 మంది విద్యార్థులు వచ్చారు. చెడుగుడు, వాలీబాల్, బేస్‌బాల్, పోల్‌జంప్, మొదలగు ఆటలలో పూర్తి తరిఫీదు యిచ్చుటయేగాక, యికనుండి జిల్లాసంఘం తరపున రిఫరీలుగా పనిచేయుటకు తగినశిక్షణగూడయివ్వబడింది.

వెల్లటూరు గ్రామ పెద్దల సహాయం, యువకులతోడ్పాటువల్ల క్యాంపుజయప్రదంగా సాగింది.

జట్టు కార్మికుల విజయం

రాజమండ్రిలో బట్టలను ప్యాక్ చేసి, కాటామీద వేయడాని కివ్వవలసిన రేట్లను గురించి జట్టుకూలీల సంఘానికి, షాహుకార్లకు కొన్నాళ్ళక్రిందట ఒడంబడిక కుదిరింది. కాని, నలుగురు షాహుకార్లు యీ ఒడంబడికకు వ్యతిరేకంగా ప్రవర్తించడం మొదలెట్టారు. 54 గురు కూలీలను తీసివేశారుకూడా. ఈవిషయాన్ని తెలుపుతూ, దొంగకూలీలచేత వీరు పనిచేయించుకుంటున్నారని కూలీసంఘం సబ్‌కలెక్టరుకు మహజరు పంపింది. దానిపై వారు విచారణచేసి, కూలీలకోర్కెలు న్యాయమైనవని అంగీకరించి, కూలీలు కోరినట్లు బట్టను ప్యాక్ చేయడానికి రు. 0—1—4½ చొప్పున రేటునిర్ణయిస్తూ, షాహుకార్లు దొంగకూలీలకు అడ్వాన్సు యిచ్చినప్పటికీ, తీసివేసిన కార్మికులను పనిలో చేర్చుకోవాలని, అమావాస్యకు సెలవివ్వాలనీ, కూలీలు సంఘాలు పెట్టుకోవచ్చుననీ తీర్పుచెప్పారు.

అనాధలకు సహాయం

రాజవోలు తాలూకా (తూర్పుగోదావరి) అంతర్వేదిపాలెంలో ఒక కూలీ కుటుంబం (నలుగురు బిడ్డలు, భార్య) చాల కష్ట పరిస్థితుల్లో ఉన్నదని స్థానిక యువజనసంఘానికి తెలిసింది. వెంటనే యువజన సంఘంవారు బయలుదేరి, తినుటకు తిండిలేక వస్తువడున్న ఆకుటుంబానికి సాయం చేయాలని ప్రజలలో ప్రచారం చేశారు. ఒకచీర, రెండు రవికెలు, రెండున్నర కుంచాల బియ్యం, రు. 2—7—0 రొక్కం వసూలు చేసి, ఆపేదకుటుంబాని కిచ్చారు. దీని ఫలితంగా యువజనసంఘంపై ప్రజలకు ఆదరాభిమానాలు పెరిగాయి.

బాలబాలికలకు

వినాయక చవితి వంసుగవచ్చిపోయింది. వినాయకుడు కడుపు పట్టకుండా ఉండ్రాళ్లు తిని పొట్టబద్దలు చేసుకొన్నాడని కథ. ఈ సంవత్సరం బెంగాల్, రాయలసీమలలో వినాయకుడు పాపం చిక్కిపోయి వుంటాడు. కడుపునిండా ఉండ్రాళ్ళను మొగంవాచి ఉంటవచ్చు. వినాయకుడి పేరుచెప్పి రకరకాల పిండివంటలు చేసుకొని పిల్లలకు పెడుతుండే వారు తల్లిదండ్రులు. పాపం! ఈసంవత్సరం బెంగాలులోనూ, రాయలసీమలోనూ, ఏం పెట్టగలరు?

వినాయక చవితి వచ్చిందంటే పిల్లల అల్లరికి అంతుఉండదు. రాళ్ళు వేయడం, పల్లేరుగాయలు వేయడం, వర్తకులను బెదిరించి కొబ్బరి బెల్లాలు కాజేయడం, పల్లెటూళ్ళలో అలవాటు. కాని, ఈదురలవాటు బాలసంఘాలు మాన్పివేశాయి. ఉదాహరణకు, నాగాయితిప్ప (కృష్ణాజిల్లా) లో బాలసంఘాలు రాళ్ళువేయడం ఆపుచేశారు. అందుకు దుకాణవారలు సంతోషించి, రాయలసీమ నిధికి సహాయం చేస్తానన్నారు. ఇలాగే, ఇదే జిల్లాలోని పాములపాడు బాలసంఘం అల్లరి మాన్పించి, రాయలసీమనిధికి 5-0-0 వసూలు చేసింది. బాలసంఘాలు రాయలసీమ నిధికి కృషిచేస్తున్న పద్ధతి అందరూ మెచ్చుకుంటున్నారు. కూనవరం (తూ. గోదావరి), నిమ్మగడ్డవారిపాలెం, వేపపాలెం, వెల్లటూరు (గుంటూరు) కొండపాడు, జిన్నూరు (ప. గోదావరి) కనుమూరు, పోలవరం, కృష్ణాపురం (కృష్ణా), గ్రామాలలో బాల సంఘాలు ధాన్యమూ, డబ్బూ, బట్టలూ, వసూలుచేశాయి. జిన్నూరులో బెంగాలుకు కూడా వసూలు చేశారు (ఎంతెంత వసూలుచేసిందీ వివరాలు తెలియడానికి స్థలంచాలదు).

రాయలసీమకోసం ఆదర్శంగా పాటుబడ్డ ఒక అమ్మాయిని మీకు పరిచయంచేస్తాను. ఆమెది రాయలసీమలోని అనంతపురం జిల్లా. గడేహోతూరు. పేరు రామక్క.

రాష్ట్ర రైతుసంఘం పంపిన గుడ్డలను పంచడం ఆమె చూసింది. ఆమె ఊరంతా తిరిగి పాతగుడ్డలను ప్రోగుచేసి యిచ్చింది.

ఒకచోట బండ్లలో ధాన్యం మూటలెత్తుతున్నారు. కొద్దికొద్దిగా గింజలు రాలిపోతున్నాయి. అవన్నీ పోగుచేసింది. వాటిని అతిప్రేమతో రాయలసీమనిధికి యిచ్చింది. ఇలా నాలుగురోజులు కష్టపడి రెండుసేర్ల గింజలు ప్రోగుచేసి రైతు వలంటీర్ల కిచ్చింది. అంత ఓపికతో, అంత ప్రేమతో ఇచ్చిన గింజలను వేలంపాటలో 5 రూపాయలకు కొన్నారంటే ఆశ్చర్య మేముంది ఇ.తకి ఆమె వయస్సు యెంతో తెలుసా? ఎనిమిదేండ్లే. మీ అందరికీ ఆదర్శమైన రామక్కను మరచిపోకుండా పనిచేయండి.

మీబాలసంఘాలు పెద్దవాళ్ళకే ఆదర్శంగా పనిచేస్తున్నాయి. పసలపూడిలో కలరా నివారణ పద్ధతులను ప్రచారం చేశారు. కృష్ణాపురంలో చీట్లపేక 100కి 70 మంది ఆడతారు. అలాంటిచోట పిల్లలు పూర్తిగా చీట్లపేక మాని పెద్దవాళ్ళకు ఆదర్శమయ్యారు. వీళ్ళ కృషిని చూసి బాలసంఘాలతో, శ్రీరంగపురం, చోరగుడి, గ్రామాలలో ఉపాధ్యాయులు కూడ సహకారం చేస్తున్నారు. చిట్టివలసలో, కార్మికసంఘ మీటింగులకు ఎక్కువమంది వచ్చేటట్లు బాలసంఘాలు పనిచేస్తున్నాయి. మిల్లుగేట్లవద్దకు పోయి మీటింగులకు రావలసిన ఆవశ్యకతను చెప్పడం ప్రారంభించారు. ఎక్కువబియ్యం సప్లయిచేయాలనే మహజరు మీద 400 ఇండ్లలో సంతకాలు చేయించారు.

పెదవోగిరాల (కృష్ణా) లో, పుల్లేటికట్ట తెగింది. బాలసంఘ సభ్యులు 20 మంది పలుగు, పారలతో వెళ్ళి కట్ట పోశారు. గొర్లు తొక్కకుండా కంప వేశారు.

గొల్లప్రోలు(తూర్పుగోదావరి)లో షణ్ముఖి, యం. సత్యవతి, యం. సీతారామలక్ష్మి అనే బాలికలు చేసిన సేవ చాలా మెచ్చుకోతగింది. బియ్యం అమ్మే కొట్టువద్ద జనసమ్మర్దంవల్ల ముసలివాళ్ళకు బియ్యం దొరకడం కష్టం అయింది. ఇది వీరు చూచారు. ఇంకా చాలమంది పిల్లల్ని పోగుచేశారు. పెద్దవాళ్ళుకూడా చొరబడలేని ఆగుంపులో చొరబడ్డారు. బియ్యం తెచ్చుకోలేని ముసలివాళ్ల పేరు వ్రాసుకొని, షాహుకార్లవద్దకు పోయి బియ్యం అడిగారు. మొదట వారు ఇవ్వమని నిరాకరించారు. కాని, చివరకు ఇవ్వక తప్పిందికాదు. ఇలాసహాయం చేయడంలో పిల్లలకు దెబ్బలుకూడా తగిలాయి. రాజలక్ష్మి అనే అమెకు గాయం తగిలి రక్తంవచ్చింది.

మూడుదినాలనుండి బియ్యం దొరక్క స్పృహతప్పి పడిపోయిన ఒక ముసలమ్మకు ఉపచారాలుచేసి, బియ్యం తెచ్చి ఇచ్చారు. తలా ఒక కానీ పోగుచేసి ఇవ్వబోతే ఆముసలమ్మ నిరాకరించింది. చూచారా ఆ బాలికల దీక్ష. వాళ్ళలాగా పనిచేయడానికి మీరూ ప్రయత్నించండి.

— దొడ్డమ్మ —

బొగ్గుగనులలో స్త్రీలను నియమించరాదు

"మధ్య పరగణాల బొగ్గుగనులలో స్త్రీలచే పనిచేయించవచ్చునని 2-8-43 న ఇండియా ప్రభుత్వం గావించిన ప్రకటన అంతర్జాతీయ కార్మిక సంఘ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకం. కార్మికులు తక్కువయారనే కారణం సమంజసమైనదికాదు. సక్రమ సౌకర్యాలు గల్పిస్తే పురుష కార్మికులింకా లభింపగలరు. అందుచే ప్రభుత్వం వెంటనే ప్రకటనను రద్దు చేసుకోవాలి." అని గుంటూరుజిల్లా మహిళా ప్రచారక కమిటీ కార్యదర్శిని టి. సావిత్రి గారు వ్రాయుచున్నారు.

★

4—8—43 న వించిపేట (బెజవాడ) మునిసిపల్ వర్కర్సుయూనియన్ ఆఫీసులో మహిళా సమావేశం జరిగింది. 50 మంది హాజరయ్యారు.

సంఘ సభ్యుల విజ్ఞానానికి వారానికి 3 రోజులు క్లాసులు పెట్టాలని, ఆహారసమస్యా కార్యక్రమంలో స్త్రీలు చురుకుగా పాల్గొనాలని, మహిళాసంఘ సభ్యత్వం పెంపొందించాలని తీర్మానించబడింది.

వర్ధాపి పేరమ్మగారు ప్రెసిడెంటుగాను, యల్. రత్నమ్మగారు సెక్రటరీగాను ఎన్నుకోబడ్డారు.

15—8—43 న బొట్లపాడులో (గన్నవరం పాలూకా) మహిళాసంఘం ఏర్పడింది. మిక్కిలినేని నాగరత్నమ్మగా రధ్యక్షురాలుగను, గొల్లపూడి హైమవతిగారు కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

★

బాలసంఘాలనిర్మాణం

ఈక్రింది గ్రామాలలో బాలసంఘాలు ఏర్పడి పనిచేస్తున్నాయి: షల్లాపు, చినపాలపర్రు, సూరిక్కి, తిమ్మరాజుపాలెం, పందలపర్రు, కోరుమామిడి, నిడదవోలు (మ్యునిసిపల్ కార్మికుల బాలసంఘం) తూర్పుపాలెం (పంచితవిల్లూరు శివారు) చవలవాడ, పోతునూరు, పెమ్మెవరం, ఏలూరు (దక్షిణ, పశ్చిమ వీధి బాలసంఘాలు) గూడవల్లి, పెదపాడు, గొల్లప్రోలు, చేతనపల్లి, బాంధ్రపాడు.

బెంగాల్ కరువు

★

"ఏతీరని నను దయచూచెదవో యినవంశోత్తమ రామా" మాదిరి

ప్రళయముబుట్టెను వంగదేశమున
భయముగొలుపనో రైతా॥
భరతఖండమున పేరువహించిన
పంటభూమిలివి రైతా॥
గంగ్రబహ్మపుత్రల నీటితోనట
కనకముపండును రైతా॥
అట్టిప్రాంతమున కరువుజ్వాలలు
అలముకొన్నవో రైతా॥
బీదలెట్లుజీవింతురు? పంటల
బియ్యపుబస్తా రైతా॥
ఆలిపిల్లలతో కలకత్తాలో
అన్నమన్నమని రైతా॥
బీదలుచచ్చుచునుండిరి పట్టెడు
పాపముదొరుకక రైతా॥
పగలువత్తిరని చొకడిపోకడ
పాపమురాత్రియె రైతా॥
బారులుదీరిచి పండిరిబీదలు
బజారులందే రైతా॥
ఆగతిపడిగాపులు పడియుండిన
అన్నార్తులలో రైతా॥
తెల్లవారిమరి లేవకైెంపరో
చెల్లిరచ్చటే రైతా॥
సోషవచ్చిపడియున్న తల్లిపై
సుతుడుశేవి ఓ రైతా॥
పాలమ్మాయని ఘోరునవేద్చుచు
బాధించును ఓ రైతా॥
కుక్కలొబాలుడు యెంగిలాకుకై
కొట్లాడగనో రైతా॥
కుక్కపైబడి కరువగనాతం
డక్కడెకూలెను రైతా॥
పల్లెలలోపల బ్రతుకకష్టమై
ప్రజలనేకులో రైతా॥
కలకత్తాలో కూలిజేసికొన
కదిలిపోయి ఓ రైతా॥
ఆలిపిల్లలతొ జచ్చుచు నుండిరి
అందరచ్చటే రైతా॥
పైగా నెత్తిన బాంబులవర్షము
ఫాసిస్టులవో రైతా॥
నీ సోదరులిటు జచ్చుచుండగా
నీవుబాధువా రైతా॥
నీ ఖర్చులకై పోగా మిగిలిన
నిలవధాన్యమో రైతా॥
ఆపదలో నున్నట్టి దీనులకు
అందజేయవా రైతా॥
పోష్య చీష్య దున్నెని ధాన్యమును
పుట్లకొలది ఓరైతా॥
పండించుము రాత్రి బగలనక
పంటలధికముగ రైతా॥

— కామ్రేడ్ సుంకర సత్యనారాయణ

(4 వ పేజీ తరువాయి) మల్లెలు ఎంతోమంది యువతులు ధరించేరు. అనందించేరు. నేను రసజీవిని. అంచేత యువతుల వాల్జడలలో బొండుమల్లెలు వికసించడం నా కెంతో ముచ్చట.

తోటకపికి మరి తాత పనిలోకి రాలేదు. తాత సంగతి చెప్పేవారెవరూ లేకపోయారు. అన్నాళ్ళు పనిచేసేనుకాని, అతని ఇల్లెక్కడో మేము కనుక్కోలేదు. తాతతాత అంటమే తప్ప మాయింట్లో యెవరికీ అతనిపేరు తెలియదు! అంత చిత్రంగా ఉంటాయి మన సంబంధ బాంధవ్యాలు.

చాలాకాలమైన తరవాత వంకాయలమ్మే మనిషి 'మీవాళ్లో మల్లెమొక్కలు బాగున్నాయా' అని అడిగింది. మల్లెమొక్కలున్నట్లు నీకేలాగ తెలుసున నడిగేను.

"పెదాల్లో తాత పనిచేసేవోడుకాదా?"

"తాత నెరుగుదువా?"

"ఆళ్ళది మా యూదే"

"తాత బాగున్నాడా?"

"సచ్చిపోనాడు. మీకు తెల్దా?"

"చచ్చిపోయాడా! ఎప్పుడు?"

"అప్పో కొన్నాళ్ళయింది. ఇంకా బతుకును బాబూ! జబ్బుచేసి నిమ్మళించింది. తరవాత కూతురు సూసిందికాదు. డాక్టేరుగోరు పళ్లూ, జావలూ ఎట్టమన్నారు. నాకాడెక్కడిదని వాగ్గేసింది. సచ్చిపోనాడు. ఆ కూతురు పెద్ద ఘటకురాలు." అన్నది:

కూతురుని అనవలసినపని లేదు. దాని కోటి వుందోలేదో. ఎంత తండ్రి అయినా పెట్టదాని కుండాలా? లేమి ఎంతటివాళ్ళలోనైనా మానవత్వాన్నిచంపి అమానుషత్వాన్ని పెంచుతుంది. వృద్ధులకి పెన్షనులైనా ప్రభుత్వం ఇస్తే బావుణ్ణు. కనీసం జీవిత భీమా ఉన్నా బావుణ్ణు.

తాత వృత్తాంతం ఆలోచించినకొద్దీ నేనే ద్రోహంచేసినట్టు బాధపడ్డాను. బొండుమల్లెలు వేసింది, పెంచింది, డబ్బుచేసింది, తాతే! అరవై రూపాయిలు నేను చల్లగా జేబులో వేసుకున్నాను. ఆడబ్బంతా తాతఆర్జనకాదూ? ఆడబ్బే తాతదైతే ఎంతసుఖపడును? అవసాన కాలంలో జరక్కపోనా? దోపిడీ చేస్తున్నవాళ్ళకి బొండుమల్లెలమ్మి దోపిడీ చేస్తున్నా ననుకొన్నానుగాని, తాతని పెద్ద దోపిడీ నేనే చేశాను. నెలకి రూపాయిన్నర జీతం ఇచ్చి, రోజు కిన్ని గంజినీళ్ళు పోసి సాగనంపేను. దొడ్డి నాది. అంచేత దాని ఫలితం నాది. కష్టపడ్డవాడిదికాదు. బనా దోషిని కేవలం నేనుకాదు. అసలు మూల కారణం ప్రస్తుతపు ఆర్థిక విధానం. దాన్నేమైనా మార్చగలిగితేతప్ప తాతలాంటి వాళ్ళకోసం నాలాంటివాళ్ళు ఎన్ని "మొసలి కన్నీళ్లు" కార్చినా ప్రయోజనంలేదు.

బొండుమల్లెల రోజులు వెళ్ళేయి. ఇప్పుడు మా పెరట్లో అధికాహారోత్పత్తి చేస్తున్నాం. మేమే కష్టపడి సమృద్ధిగా కూరగాయలు పండిస్తున్నాం. నా పెళ్ళానికి నడుంనొప్పి. అంచేత నేనే నీళ్ళన్నీ తోడుతున్నాను. నాపెళ్ళాం మెల్లిగా చిన్నబాల్చితోమోసుకెళ్ళిపోస్తున్నది.

ఆంధ్రదేశంలో రైతు దినోత్సవం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమిచ్చిన ఆదేశానుసారం, సెప్టెంబరు 1 వ తేదీని రైతులు అనేక గ్రామాలలో "రైతుదినోత్సవం" జయప్రదంగా జరిపారు. ఆహారసమస్యను పరిష్కరించుటకు, రాజకీయ సంక్షోభాన్ని అంతమొందించుటకు, రైతులవలంబించవలసిన కార్యక్రమమేమో తమ స్థానిక నాయకుల ద్వారా ఆలోచిస్తున్నారు. అఖిలభారత రైతుసంఘమిచ్చిన నినాదాలను ఆచరణలో పెట్టుటకు ప్రతిజ్ఞ తీసుకున్నారు.

కృష్ణా జిల్లా

వి. కొత్తపాలెం కృష్ణాజిల్లాలోని దివి తాలూకాలో ఒక గ్రామం. 30 వ తేదీని ఆ గ్రామ రైతు సంఘం తరఫున 15 గురు ప్రచారకులు యింటింటికి తిరిగి, "సెప్టెంబరు దే" యొక్క ప్రాధాన్యతను గురించి గ్రామస్థులందరికీ తెలియపరచారు. 31 వ తేదీని వీధి వీధికి మామిడి తోరణాలుకట్టి, అలంకరించారు. 1 వ తేదీని వేకువ జామునలేచి దేశానికి నేడు పట్టిన దుస్థితిని బురబుక్కల వేషాలతో వర్ణిస్తూ, ఆరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందని హెచ్చరించారు. 100 కి 80 రైతు కుటుంబాలు 1 వ తేదీని ఇళ్ళు అలికి, ఉన్న స్వల్పంలోనే పిండివంటలు చేసుకొని, ఆనాటి కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నాయి. ఉదయం ఒక బండిమీద పెద్ద ధ్వజమునుకట్టి, 3 జతల ఎడ్లతో ఊరేగించారు. మరొక బండిమీద జపాన్ పెనుభూతాన్ని పెట్టి, దున్నపోతులచే లాగించారు. ఊరేగింపు పూర్తి అయాక, గ్రామంలో ఎర్రజెండా ప్రతిష్ఠించబడింది. తరువాత జపాన్ పెనుభూతాన్ని గ్రామం మధ్యలో తగులబెట్టారు. సాయంత్రం 3 గంటలకు రైతుయువకులు చెడుగుడు పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాత్రి వర్షం కురవడంవల్ల వైజ్ఞానిక కార్యక్రమం ఆగిపోవలసి వచ్చింది. 2 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభకు 1500 మంది వచ్చారు. గెరిల్లాపాట, అన్నా-చెల్లెలు సంవాదం, పదవపాట, తుమ్మెదపాట-వగైరా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రేక్షకుల్ని కర్తవ్యోన్ముఖులను చేశాయి. ఆహార సమస్య, కూలీ-రైతుసామరస్యం, అధికాహారోత్పత్తి మొదలైన సమస్యలపై పలువురు ఉపన్యాసాలిచ్చారు.

పోటీలు - బహుమతులు

బొద్దపాడు గ్రామంలో బాల బాలికలు, విద్యార్థి యువజనులు, ఆటలపోటీలలో పాల్గొన్నారు. గ్రామంలోఉన్న శ్రేష్ఠమైన ఎడ్లలో అందము, బలము వగైరాలకు పోటీలుపెట్టి గెలిచినవాటికి బహుమతులిచ్చారు. ఈ ప్రదర్శనానికి సుమారు 1000 మంది వచ్చారు. రాత్రి బహిరంగసభ, వైజ్ఞానిక కార్యక్రమం జయప్రదంగా జరిగింది. ఇందుపల్లిలో ఊరేగింపు, బహిరంగసభతోపాటు లాన్సు వేసుట, ఎడ్లపందెములు వగైరా కార్యక్రమం కొనసాగింది. గెలుపొందిన వారికి బహుమతులిచ్చారు. పెడనలో ఉదయం 9 మొదలు 11 గంటల వరకు జరిగిన ఎడ్ల పందెములలో, 10 నిమిషము లో 204 గజాల దూరం 2 పెద్ద యిసుక బస్తాల పూటీతో లాగిన ఒక ముస్లింరైతు ఎడ్ల జతకు మొదటి బహుమతి నిర్ణయించబడింది. ఈ ప్రదర్శనంలోను, సాయంత్రం జరిగిన బహిరంగసభలోను, ముస్లిం రైతులు విరివిగా పాల్గొన్నారు. ఇలాగే, రావులపాడు, ఓటుకూరు, శీతనపల్లి, ఎలమర్రు, నిడుమోలు, మంత్రిపాలెం, గ్రామాలలో 1 వతేదీని గ్రామస్థులు ఆటలలోను, ఎడ్ల పందెములలోను, ఉత్సాహంగా పాల్గొన్నారు. వానపాములలో 11 జతల యెడ్లు పోటీలో పాల్గొన్నాయి. మొదటి బహుమతి పొందిన యెడ్లు 601 అడుగు, 2 అంగుళాల దూరం 10 నిమిషాలలో పరుగెత్తాయి. కాజగ్రామంలో బరువులాగు పోటీయందు ఒక ఎడ్లజత 2 నిమిషముల 30 సెకండ్లలో 300 గజాలదూరం వెళ్ళి తిరిగి వచ్చినందుకు మొదటిబహుమతిగా బంగారు పతకం ఈయబడింది. స్వారీ చేయుటలో, 400 గజాలదూరం 30 సెకండ్లలో శకట సహితంగా వెళ్ళి తిరిగి వచ్చినజతకు మొదటి బహుమతి ఈయబడింది.

వైజ్ఞానిక ప్రచారం

మర్లూరు, అయినపూరు, పెదవోగిరాల, చింతలపాడు, ఎరుకోపాడు, గంపలగూడెం, మేడూరు, సత్యాలపాడు, ఉప్పలూరు, గ్రామాలలో రైతులు పచ్చని తోరణములు అలంకరించి, తమ ఎడ్లను, కోడెదూడలను, ఆవులను, వ్యవసాయ సాధనాలను, శుభ్రంగా వుంచి, నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. కంభంపాడు, ఆత్కూరు, చింతలవల్లి గ్రామాలలో బుర్రకథ, గొల్లసుద్దులు, ఊడుపుపాట, వగైరా వైజ్ఞానిక కార్యక్రమంద్వారా రైతుల కర్తవ్యాన్ని గురించి బోధించారు. కాటూరులో సాయంత్రం 4 గంటలకు 100 మంది స్త్రీలతోను, 1400 మంది పురుషులతోను, బాల బాలికలతోను, పెద్ద ఊరేగింపు జరిగింది. వ్యాయామసంఘంవారు వ్యాయామప్రదర్శనలు జరిపారు. మహిళా కామ్రేడ్సు గేయాలు పాడారు. వైజ్ఞానికదళంవారు వైజ్ఞానిక ప్రదర్శనలు చూపెట్టారు. పొరుగుగ్రామంఅయిన రాజుపేటనుండి 30 మందిస్త్రీలు ఘోషా విడిచిపెట్టి, కాటూరు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజుపేటలో కూడా బహిరంగసభ జయప్రదంగా జరిగింది.

గుంటూరు జిల్లా

గుంటూరుజిల్లా, తాడికొండ గ్రామంలో సెప్టెంబరు దినోత్సవ సందర్భంలో వివిధ పార్టీలతో గూడిన ఆహారకమిటీని ఎన్నుకున్నారు. ఊరేగింపులోను, బహిరంగసభలోను, ముస్లింలీగ్ సభ్యులు విరివిగా పాల్గొన్నారు. జూపూడిలో జరిగిన ఎద్దులపోటీలో 14 యెడ్లజతలు పాల్గొన్నాయి. ఆటలపోటీలో 30 మంది యువకులు పాల్గొన్నారు. జొన్నలగడ్డలో "కష్టజీవి" అనే బుర్రకథ చెప్పబడింది. గౌరిజనోలుగుంటపాలెంలో కూడా బాలురు, యువకులు ఆటల పోటీలో పాల్గొన్నారు.

నెల్లూరు

నెల్లూరుజిల్లా, ఆత్మకూరు, బోగోలు, నూకలవారిపాలెం, తలమంచి గ్రామాలలో బుర్రకథ, గొల్లసుద్దులు, వేషాలు మొదలైన కార్యక్రమంద్వారా రైతుల కర్తవ్యాన్ని బోధించారు. తలమంచి గ్రామంలో నలుగురు విచ్ఛిన్నకారులు యీ కార్యక్రమాన్ని అపహాస్యం చేసి అల్లరి ప్రారంభించగా, ప్రేక్షకులలో కొందరు లేచి, వారిని దూరంగా తరిమివచ్చారు. వారిలో ఐక్య ఆహార కమిటీ ఎన్నుకోబడింది.

ఇతర చోట్ల

పై గ్రామాలన్నింటిలోనేగాక, యీ క్రింది గ్రామాలలోకూడా సెప్టెంబరు 1 వ తేదీని బహిరంగ సభలు జరిగినట్లు రిపోర్టులు వచ్చాయి.

విశాఖజిల్లా : చికాకోల్, నాగులాపల్లి

తూర్పు గోదావరి : గొల్లప్రోలు

పశ్చిమగోదావరి: పోతునూరు, మాచేరు, సోమవరప్పాడు, పండితవిల్లూరు, వెంప.

కృష్ణా: పుల్లూరు, పెదముత్తేవి, చినముత్తేవి, కొండవరం, తెల్గునావుపాలెం, చిరువకోట, వడాలి, నాగాయితిప్ప, జొన్నపాడు, నూతక్కి, వేంపాడు, ఉంగుటూరు, వీరులపాడు, చౌటపల్లిలో 1 వతేదీని జరుపవలసినసభ 3 వ తేదీని జరిగింది.

నెల్లూరు : నారాయణరెడ్డిపేట, ఓటుకూరు, గొట్లగుంట, యాతలూరు, పూలరంగనిపల్లి.

కడప : చింతకొమ్మదిన్నె

కర్నూలు : కరివేముల

(మొదటిపేజీ తరువాయి) వల్లనే యీ కరువు వచ్చింది. కాబట్టి, ప్రభుత్వాన్ని కూర్చోబెట్టాలి. అంతే" అంటారు. బెంగాలుప్రజల కోసం బర్మానుంచి జపానుఫాసిస్టులు బియ్యం యివ్వవచ్చుననే భ్రమలో యితరు. హిందూ మహాసభ. పడిపోవడం విచారించవలసిన విషయం.

ఇదంతా చూచి తిండిదొంగ ముసి ముసి నవ్వుల్లో మునిగిపోతారు — సింగపూరులో ఫాసిస్టు హంతకుడికి నోరూరుతుంది.

ఈలోగా కలకత్తా వీధుల్లో అన్నార్తులు నిలువునా ప్రాణాలు విడుస్తున్నారు. శ్యామప్రసాద్ ఇదిచూచి భరించలేడు. వాళ్ళ బాధ నివారించడానికి అవావిడిగా కృషిచేస్తాడు. ప్రతి మధ్యతరగతి దేశభక్తునిలోను ఇదే భావసంఘర్షణ.

పూనుకొంటే

ఎందుకీ ఆరాటం ? కరువు నివారణకృషికి స్వయంగా పూనుకొంటే. తామెంతెంతలు చేయగలరో చూడరేం ?

బెంగాల్ కరువు నివారణ కమిటీవారు ఒక్క నెలలో 7 లక్షల నిధిని పోగుచేయ గలిగారు. ఉచిత భోజన శాలలు, చవుక భోజన శాలలు, పెట్టి వేలకొలది ఆకలి బాధితులకు తిండి పెడుతున్నారు. ప్రజారక్షక సంఘం, ప్లీడర్ల కమిటీ, లీగు అన్నదాన సంస్థలు, ఇలాంటివికూడా ఈపనేచేస్తున్నాయి. వేలకొలది వాలంటీర్లు వళ్ళు దాచుకోకుండా ఈకృషికి తోడ్పడుతున్నారు. ఈ కృషి రోజు రోజుకీ విస్తరిస్తూంది. వివిధ తరగతుల ప్రజలు, ఇంకా వివిధ సంస్థలు, ఈ కృషిలో చేరుతున్నారు.

ఎందువల్ల : జాతి ఆశలను ఆరిపోకుండా కాపాడి, ప్రజలశక్తి సామర్థ్యాలను సంఘటిత పరచగలమార్గ మదొక్కటే.

మార్వాడీలు చవుక భోజనశాల పెట్టారు. అక్కడ రెండణాలకు రుచికరమయినపొంగలి పెడతారు. రోటరీక్లబ్బువారు అన్నదానం ఏర్పాటుచేశారు. పసిపాపలకు పాలు, బిస్కత్తులు, పెద్దలకు పొంగలి ఇస్తారక్కడ. అదంతా సోదర ప్రజలకు విధిగా చేయవలసిన సహాయంచేస్తున్నామన్నట్లు కాకుండా, జీవకారుణ్య పద్ధతిలో జరుగుతున్నా, దానివల్ల ప్రయోజనం లేకపోలేదు. ఇక్కడంతా వేలకొలది బీదలకు తిండిపెడతారు ప్రజారక్షకదళం వారు అంత పెద్ద ఎత్తుమీద చేయలేరు అయినప్పటికీ, ఇంత విరివిగా జరుగుతూన్న ఈ కృషి అంతటికీ కొలిపీజం వీరే.

ఇదంతా చూచి శ్మశానంవైపు బయలుదేరాము. దారిలో ఒకామె, ఎనిమిదేళ్ళ కొడుకుతో, దగ్గరకువచ్చి అర్ధణా అడిగింది. చిల్లరలేక, అణా ఇచ్చాను. ఆకతో నాముఖంలోకి చూచి, "బాబూ ఈ కుర్రవాణ్ణి తీసుకోండి-నాకు రెండురూపాయీలుచాలు, మరేమీ అడగను," అంది. కని, పెంచి, ప్రేమతో పెద్దచేసిన కొడుకును రెండు రూపాయీలకు అమ్ముకుంటుంది. భరించలేక పోయాను. చల్లగా పక్కకు జారాను. అసమీపంలోనే ప్రజలు గుంపులుగుంపులుగా రోడ్డుపక్కపడుకొని ఉన్నారు వర్షానికి తడుస్తూ, చలికి వడవడ వణకిపోతూ. ఎందుకోసం ? ఉదయం, లేవనివించుకోకుండా ఒకశేరు బియ్యం కొనుక్కోవాలనే ఆశతో.

శ్మశానందగ్గరా బారులే- అయితే, అవి శవాల బారులు. తగలబడి, బూడిదఅయిపోడానికి తమవంతుకోసం కాచుకొని ఉన్న శవాలబారులు. కాటికాపరికి రెండు చేతులు చాలకుంలేదు.

ఈ చావులు, ఈ ఘోరాలకి బాధ్యత దేశభక్తుల ఎలమీదనుంది. తమ అఖండశక్తి నంతటినీ కేంద్రీకరించి మేలుకొనకపోతే దేశానికి, తమ ప్రజలకు ఘోర అపరాధం చేసిన వారవుతారు.

(10 వ పేజీ తరువాయి) బయటకు రాలేకు దావున్నాయి.

యుబోట్ల విఫలత

ప్రారంభంలో బ్రిటన్-అమెరికాలు నిర్మించే ఓడలకన్న, యుబోట్లువల్ల ముంచబడేవి ఎక్కువగా ఉండేవి. కాని, 1942 మధ్యలో కథ అడ్డం తిరిగింది. యుబోట్లు ముంచగల్గినవాటికన్నా, ఉత్పత్తి ఎక్కువ అయింది.

1942 లో అమెరికాలో 80 లక్షల టన్నులకు సరిపోయే నౌకలు నిర్మించడానికి పూనుకొన్నారు. ఈ సంవత్సరం మొదటి 5 నెలలలోనే 70 లక్షలటన్నులకు సరిపోయే నౌకల నిర్మాణానికి పూనుకొన్నారు. ఒక్క మే మాసంలోనే 170 నౌకలను, అనగా 18 లక్షల టన్నులకు సరిపోయే నౌకలను పూర్తిచేశారు. అంటే రోజుకు సగటున 6 నౌకలను పూర్తిచేశారు. బ్రిటను, కెనడాలలోకూడ నౌకానిర్మాణం ఎంతో బాగా సాగుతోంది సంవత్సరానికి 30-35 లక్షల టన్నులకు సరిపోయే నౌకల నిర్మించుతున్నారు. 1943 మేలో మునిగిపోయిన నౌకలకన్న, నిర్మించిననౌకలు మూడురెట్లు ఎక్కువ.

1943 జూన్ 3 వ తేదీన, నౌకాశాఖ మంత్రి అలగ్జాండర్, మొదటి రెండు సంవత్సరాల 8 నెలల యుద్ధకాలంలోకన్న, గత 12 నెలలలోను యుబోట్లవల్ల ఎక్కువ నౌకలు మునిగిపోయాయని చెప్పారు. కాని యుబోట్లకు ప్రతిక్రియగా తీసుకొన్న చర్యలు 1943 మేలో బాగా ఫలించాయి. శత్రువునిర్మించే యు బోట్లకన్న ఎక్కువ యుబోట్లనే మిత్రరాజ్యాలు ముంచివేశాయి.

ఇప్పుడు, ఈవిధంగా సముద్రంలోకూడ ఆధిపత్యం వచ్చింది. యూరప్‌ఖండంపై దాడి సలపడానికి- ఇది ఎంతో ప్రాముఖ్యమైన సహకారి

ఆవిధంగా, ఇటలీ- జర్మనీ కూటమిపై సంయుక్తదాడి సల్పటానికి అవసరమైన మిలటరీ పరిస్థితులన్నీ మిత్రరాజ్యాలకు అనుకూలంగా వున్నాయి. హిట్లరూ- అతని బానిసలూ, రెండవరంగ భయాన్ని దాచుకోడానికి, "యూరప్ రక్షణ కోట" అనీ, "అట్లాంటిక్ గోడ" అనీ డాబులు చెప్పడంలో ఆశ్చర్యం లేదు.

హిట్లర్ "బ్లిట్జ్‌క్రీగ్" (మెరపుయుద్ధం) ప్లాను మట్టిపాలయింది. అలాగే దీర్ఘయుద్ధం సాగించాలనే అతనిప్లాను కూడా గంగపాలు గాక తప్పదు.

యుద్ధ సమీక్ష

• ఇటలీ లొంగిపోయింది
• హిట్లరు పతనం ఎప్పుడు?

సోవియట్ విజయయాత్ర నిరాఘాటంగా సాగుతోంది. 600 మైళ్ళ పొడవు యుద్ధరంగంలో 50 మొదలు 100 మైళ్ళదాకా రెడ్ఆర్మీ ముందుకుసాగింది. ఓరెల్- బైల్గొరోడ్- ఖార్కోవ్‌ల తర్వాత 55 ముఖ్యపట్టణాలను, 3000 చిన్నపట్టణాలను, పల్లెలను జర్మను చెరనుండి విముక్తిచేసి. వి. డోన్‌బాస్ ప్రదేశంలో ముఖ్య కీలకస్థానమూ, పారిశ్రామిక నగరమూ అయిన స్టాలినో పట్టుపడింది. దీనితో డాన్‌బాస్ ప్రదేశమంతా రెడ్ఆర్మీ వశమయింది. స్టాలినో యుద్ధంలో, ఇదివరకచ్చట పనిచేసేసిన గని పనివారలు పాల్గొన్నారు. ఇలాగే టాగన్‌రాగ్‌ను వశపరచుకొన్నప్పుడుకూడ డాన్ కొస్సాక్ రైతులు యుద్ధంలో పాల్గొన్నారు. ఈవిధంగా తమ మాతృభూమిని శత్రువుల చెరనుండి విడిపించడానికి ఆకష్టజీవులు స్వయంగా యుద్ధంలో పాల్గొన్నారు. అజావ్ సముద్రతీరంలో 'మారియోపాల్' కూడ సోవియట్ వశమయింది. తమ సైన్యాలను సముద్రమార్గంగుండాతీసుకు వెళ్ళడానికి జర్మన్లకున్న రేవుపట్టణం ఇది ఒక్కటే. ఇంతేగాక నల్లసముద్రతీరంలో నొవొరొసిస్క్ ప్రాంతంలో రష్యను సేనలు దిగినవని జర్మనువార్త. ఖార్కోవ్‌నుంచి అజ్యాం వరకుగల రంగం పొడవునా బయలుదేరిన దండయాత్ర, క్రాస్నోగ్రాడ్ పశ్చిమంగా 30 మైళ్ళలో పోల్టావా రోడ్డుమీద ఉంది. క్రిమియాలోని నాజీసేనలన్నీ చుట్టుముట్టడింపబడే ప్రమాదంవుంది. అట్టి క్రిమియానుండి పోయే ఒకే ఒక మార్గం సెబాస్టపోల్-జాప్రోజ్ రైలుమార్గం. ఈ రైలుమార్గానికి సమీపంగా పైన ఉదహరించినదాడివచ్చింది.

ఉత్తర యుక్రైనులో కోంటాప్. దానికి పశ్చిమంగా 18 మైళ్ళలో వున్న బక్‌మాచ్ అనే ముఖ్య రైలుకూడలిస్థానాలు సోవియట్ వశమై కీవ్‌కు ప్రమాదం కలిగిస్తున్నాయి. సుమారు 80 మైళ్ళ సమీపంలోకి వచ్చాయి. బ్రియాన్స్కు ఉత్తరాన, స్మొలెన్స్కురంగంలోను తీవ్రయుద్ధాలు సాగుతూనే వున్నాయి.

నిస్సహాయులైన కాళ్ళకు బుద్ధిచెప్పుతున్న నాజీలు గావించే అత్యాచారాలు వర్ణించడానికి వీలులేదు. ఒకచోట బావిలో నూనెపోసి నిప్పంటించి అందులోకి రష్యన్లను తోశారు. వరోషిలావ్‌స్క్, స్టాలినోలలో పిల్లలను, స్త్రీలను కట్టివైచి యిండ్లలో పడవేసి నిప్పంటించారు. విడిచిపోతున్న పట్టణాలను నాశనం చేయడమేగాక, ఫ్యాక్టరీలను ధ్వంసంచేసి, గనులలోకి నీటి ప్రవాహాలు పోనిస్తున్నారు. ఇంకా చేతనైనంత దోపిడిని తమతో తీసుకుపోతున్నారు నాజీలు.

వేసవిదండయాత్రలో రెడ్ఆర్మీ. జర్మన్లకు స్వల్పకాలంలో అపరిమితనష్టాన్ని కలిగించింది. జులై 5 నుండి సెప్టెంబరు 5 వరకు గాయపడిన, చనిపోయిన, జర్మన్లు 15 లక్షలు. చనిపోయినవారే 4 లక్షల 20 వేలు. ఇంతేగాక జర్మనీ, 28 వేల లారీలను, 8400 టాంకులను, 5729 విమానాలను పోగొట్టుకొంది.

దీనిఅర్థం ఏమిటి? హిట్లరు పతనం సమీపించిందనా? దీనికి రెడ్ఆర్మీ కమాండర్ కర్నల్ వారోలివ్ యిలా సమాధానం చెప్పాడు. "రెడ్ఆర్మీ జర్మనుసైన్యాలకు కలిగించిన నష్టాలు విపరీతమయిన వనుమాట నిజమే. కాని యింతమాత్రాన జర్మనీ కూలిపోయే పరిస్థితి రాలేదు. జర్మన్లు జాప్రోజ్ (నీపర్‌డామ్ పట్టణం) వద్ద తీవ్రప్రతిఘటన చూపుతారు....జర్మన్లకు తీవ్ర దండయాత్రను కొనసాగించే శక్తిలేనిమాట నిజమే."

జర్మన్లు రష్యాలో చావుదెబ్బలుతింటున్నా. పూర్తిగా కూలిపోవాలంటే ఒకేమార్గంఉంది. అది ఫ్రాంసులో రెండవరంగం తెరవడమే. మరొక వ్యాసంలో మిత్రరాజ్యాలకు అట్టిఅనుకూల పరిస్థితులున్న వని చూపించాం. రెండవరంగానికై, బ్రిటిషు కార్మికులెంత ఒత్తిడి చేస్తున్నారో బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో చర్చకు వచ్చిన తీర్మానాన్ని బట్టి చూడవచ్చు. ఇంతేగాక సోవియట్ కార్మిక ప్రతినిధులుకూడ ఈకాంగ్రెసుకు వచ్చారు. వీరి సభలోపాల్గొనడమే ఆ కోర్కెను మరింత బలపరుస్తుంది' భారతజాతీయ కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేసి, మనదేశానికి స్వాతంత్ర్య మీయాలని తీర్మానించిన ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు. ఈ తీర్మానం కూడ వ్యాపుచేస్తుందని ఆశిస్తున్నాం.

ఇటలీ లొంగిపోయిన వార్త 8 వ తేదీన తెలిసింది. కాని, 3 వ తేదీనే బేషరతుగా లొంగిపోయింది. మిత్రరాజ్యాల షరతుల్లో రాజకీయ ఆర్థిక షరతులేవీ లేకపోయినా, మిలటరీ వ్యవహారాలకు సంబంధించిన షరతులేవైనా అవన్నీ మిత్రరాజ్యాలకుఅనుకూలంగానే ఉన్నాయి.

బదోగ్లియో మొన్న మొన్నటి వరకు ఆడిన ఆటలు సాగలేదు. మిత్రరాజ్యాలు కొట్టిన దెబ్బలు, ఇటాలియన్ ప్రజల శాంతివాంఛ, చిట్టచివరకు బదోగ్లియో లొంగిపోయేటట్లు చేశాయి.

ఇటాలియన్ నౌకాదళం నెమ్మదిగా మిత్రరాజ్య రేవులకు చేరుకొంటున్నది. చాలవరకు చేరింది.

ఇటలీలో దిగిన మిత్రసైన్యాలు నేపుల్సు ప్రాంతంలో యుద్ధం చేస్తున్నాయి. సాలెర్నో వశమయింది. దక్షిణ అంగుష్టభాగం ఖాళీ అయింది. ఇటలీ చివరిభాగంలో టారంటో అఖాతంలో టారంటో. ఆడ్రియాటిక్ సముద్రంలోని బ్రిండిసీ మిత్రరాజ్యాలవశమయింది. బ్రిండిసీ వశమవడంవల్ల, బాల్కను రాజ్యాలపై తీవ్ర దండయాత్రలు చేయడానికి మిత్రరాజ్యాలకు సులువయింది. ఇటలీలోకి జర్మను సైన్యాలు వస్తున్నాయి. రోమును ఆక్రమించాయి. మిలాన్‌ను చుట్టు ముట్టడించాయి. అక్కడి ఇటాలియన్ సైనికాధిపతి జర్మన్లతో సహకారం చేస్తున్నాడు. ముసోలినీ జర్మనీ చేరాడని జర్మను అధికారవార్త. ఇటలీపట్ల, ముస్సోలినీపట్ల, హిట్లరు మొసలికన్నీళ్ళు ఎన్నో కార్చుతున్నాడు. ఇన్నాళ్ళకు తిరిగి నోరువిప్పి మాట్లాడాడు. కాని జర్మను ఉచ్చునుండి తాము బయటపడటానికి ఇటాలియన్లు మిత్రరాజ్యాలకు సహాయపడతారు.

ఈనాడు ఇటలీ లొంగిపోయిందంటే కారణమేమిటి? సోవియట్ యుద్ధరంగంలో ఇటాలియన్లు, జర్మన్లు తిన్న దెబ్బలే. ఈవిషయమే ప్రవదా, ఇజ్వెస్టియాలు వ్రాస్తున్నాయి. "ఇటలీలోని నుంచి సైన్యం 2 లక్షలకు రెడ్ఆర్మీ సోవియటురంగంలో సమాధికట్టింది. 300 జర్మను డివిజన్ల నెదుర్కొంటూ, రష్యా ఉత్తరాఫ్రికాలో మిత్రరాజ్యాలకు విజయం కలిగేటట్లు చేసింది; సిసిలీలో ఇటలీకి జర్మనీ సాయపడకుండా చేసింది." అని ప్రవదా వ్రాసింది. దీనినే మరింత స్పష్టీకరిస్తూ, ఇజ్వెస్టియా ఇలా అంది. "జర్మన్ల జులై దాడి విఫలమవడం, రెడ్ఆర్మీ వేసవి దండయాత్ర, ఇటలీ లొంగుబాటులో ప్రధానపాత్ర వహించాయి.... సోవియట్- యుద్ధరంగ ఫలితాలు అంతర్జాతీయ పరిస్థితులనే నిశ్చయించుచూవచ్చాయి."

ఈవిషయమైనా గుర్తుంచుకొని రెండవ రంగం వెంటనే తెరవాలి. కొందరు ఇటలీయే రెండవ రంగం అంటున్నారు. రెడ్‌స్టార్, "ఇటలీపై దండయాత్రయే రెండవరంగం కాజాలదు. జర్మనీ దక్షిణభాగాన్ని రక్షించుకొనే డిఫెన్సు లైనుగానే ఇటలీని హిట్లరు కోరుతున్నాడు. ఇటలీలో 6 జర్మను డివిజన్లు మాత్రమే ఉన్నాయి." అని వ్రాసింది.

ఈపైవిషయం వ్రాసింది ఇటలీ లొంగకముందు. మరికొన్ని జర్మనుడివిజన్లు ఇపుడు వచ్చినా, రెడ్‌స్టార్ అభిప్రాయాన్ని మార్చుకోనవసరం లేదు. ఎంత త్వరలో పశ్చిమఖండంలో మిత్ర సేనలు దిగుతాయో, అంతత్వరగా హిట్లరు పతనం ప్రారంభమవుతుంది.

రెడ్ఆర్మీ విజయాలు, ఇటలీ లొంగుబాటు, ఆక్రమిత ప్రజల తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నాయి. స్లోవేకియాలో 15 వేలసైనికులు తిరుగబడ్డారు. గ్రీసులో తిరుగుబాట్ల నణచడానికి ఏథెన్సు — సాలొనికాలను జర్మన్లు ఆక్రమించారు. మేధావులనూ, రాజకీయనాయకులనూ కాన్‌సెంట్రేషన్ క్యాంపులకు పంపుతున్నారు. ఇట్టి అశాంతి అగ్నిపర్వతంపై కూర్చున్న హిట్లరును కూలద్రోయడానికి మిత్రరాజ్యాలు సంయుక్త వ్యూహంతో పని చేయాలి. ఇటలీ లొంగుబాటుకు పెట్టిన షరతులను రష్యా, బ్రిటను, అమెరికాలు మూడూ కలిసి అంగీకరించాయి. అంతకు ముందు బ్రిటను—అమెరికా—రష్యాలతో కూడిన మెడిటరేనియన్ బోర్డు ఒకటి ఏర్పడిందని వార్త వచ్చింది. ఈ రెండుఘటనలు, మిత్రరాజ్యాలలో చీలికలు వచ్చాయంటూ కాకమ్మకథలు చెప్పే జర్మన్లకు పెద్ద దెబ్బ. దాని అర్థం, ఫాసిజాన్నుండి విముక్తి చెందిన దేశాలలో- ఇప్పుడు ఇటలీలో- ప్రజలు తమప్రభుత్వంలో ఫాసిస్టు చిహ్నాలన్నిటినీ తొలగించి ప్రజాస్వామ్య స్థాపించుకోడానికి రష్యా అండ ఉన్నదన్నమాట. 13—9—43

— కామ్రేడ్ తుమ్మల వెంకటరామయ్య



తప్పకుండా 1943 లో విజయం మనదే — హిట్లరు.

కమ్యూనిస్టులపై దౌర్జన్యం

శనివారం రాత్రి జె నాగేశ్వరరావు (గుంటూరులో జరిగిన జాతీయవిద్యార్థి సభకు ఆహ్వాన సంఘాధ్యక్షుడు) నాయకత్వంక్రింద జాతీయ విద్యార్థి, యువజన, సంఘాల్లోని కొందరు, మరికొంతమంది దుండగీండ్రను ప్రోగుచేసుకొని జిల్లా కమ్యూనిస్టు కార్యాలయంపై దాడిచేసి, కామ్రేడ్ కొల్లా వెంకయ్యను (గుంటూరు జిల్లా రైతుసంఘాధ్యక్షుడు) కొట్టారు. ఆఫీసుపై ఎగురుతున్న ఎర్రజెండానుతీసికాల్చివేశారు. ఇంతేగాదు; గతమాసంలో ఒక విద్యార్థి 'ప్రజాశక్తి' పత్రిక నమ్ముతుంటే దౌర్జన్యంగాలాగుకొని పారవేశారు. మొన్నటి దినం కామ్రేడ్ విశ్వనాథం (యఫ్. ఏ. విద్యార్థి)ను హాస్టలులో కొట్టారు. నిన్నటి రాత్రి కామ్రేడ్స్ విశ్వనాథం, సి.రాఘవయ్య. బజారులో నడిచిపోతూంటే పైబడి కొట్టి తిట్టారు. కమ్యూనిస్టులపైదుష్ప్రచారంచేస్తూ, కత్తులతో పొడవాలని కూడా చెపుతున్నారు.

ఈ దుండగాలకుబాధ్యత జాతీయ విద్యార్థి యువజనసంఘాలలో ఉన్నవారందరిదీకాదు. దీనికి బాధ్యులు, జాతీయవిద్యార్థి, యువజన, సంఘాల వెనుకనుండి వారిని రెచ్చగొట్టుకూ ఉన్న కొంతమంది కాంగ్రెసు సోషలిస్టులు, ఫార్వర్డుబ్లాకువారు. ఆంధ్రలో ఈముఠాల ముఖ్యులు భూపతి కోటేశ్వరరావు, చివుకుల వెంకటేశ్వర్లు,

ఇలాంటి దుండగాలు ఒక గుంటూరులోనేగాదు; భారతదేశమంతటా ఈ పార్టీల కార్యక్రమం ఇదే. బెంగాలులో ఫణిచక్రవర్తి, సోమేన్‌చందలపై చాటుమాటుగా పైబడి కత్తితోపొడిచి చంపారు. బొంబాయి విద్యార్థి సంఘఆఫీసుపై దాడిచేసి, అరవింద, మాళవిక మోహతాలను కత్తితో పొడవబోయారు. ఈ ఘాతుక కార్యాలను దేశమంతటా, తమ్ము వ్యతిరేకించే పార్టీలపై జరపడం, ముఖ్యంగా కమ్యూనిస్టులను హత్యగావించడం, సభలలో అల్లరిచేయడం, ఆఫీసులపై దాడిచేయడం, కాంగ్రెసు సోషలిస్టు, ఫార్వర్డుబ్లాకులవారి కార్యక్రమం.

ఇది హిట్లరు, ముస్సోలినీ, జపాను ఫాసిస్టుల పద్ధతి. ప్రజాతంత్రాన్ని, స్వాతంత్ర్యాన్ని కోరేవారవలంబించే పద్ధతికాదు; కాంగ్రెసు భారతజాతీయోద్యమము అవలంబించే పద్ధతులుకావు. కాంగ్రెసు, భారతజాతీయోద్యమ సాంప్రదాయాలకు ఇది విరుద్ధం.


రాజకీయంగా భిన్నాభి ప్రాయాలుంటే ప్రజల్లో ప్రచారంచేసి తమసిద్ధాంతాల యదార్థాన్ని ఋజువుచేసికోవాలి.అంతేగాని,జాతీయ నాయకుల విడుదల, జాతీయ ఐక్యత,జాతీయ ప్రభుత్వ సాధనకొరకు పోరాడుతున్న ప్రజాసేవకులగు కమ్యూనిస్టులను కత్తులతో పొడిచిగాదు.

ఏ జెండా ప్రపంచ కష్టజీవులందరి జెండాయో, ఏ జెండాక్రింద ప్రపంచాన్ని మహత్తర త్యాగాలతో ఫాసిస్టులనుండి ఎర్రసైన్యం రక్షిస్తున్నదో, ఆ జెండాను కాల్చిగాదు. ఇది జాతీయ కాంగ్రెసు స్థాపించిన ఉత్తమ సాంప్రదాయాలకు విరుద్ధం. వాక్సభా పత్రికా స్వాతంత్ర్యాలను నాశనం చేయడమంటే ఏ దేశభక్తుడూ సహించరాదు. మన జాతీయ కాంగ్రెసుయొక్క ఫాసిస్టు వ్యతిరేక సాంప్రదాయాల కనుగుణ్యంగా ప్రతిదేశభక్తుడూ ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా ఖండించాలి. ప్రజలెవ్వరూ వారి మోసపు ప్రచారానికి గురికాకుండా ప్రతిఘటించాలి.

నేను పార్టీలో కెలావచ్చాను?

[వీరి వయస్సు 50. స్వగ్రామం తెనాలి తాలూకాలో కాజ. వీరి అల్లుడు, కామ్రేడ్ బసవపున్నయ్య ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు. కుమార్తె, కామ్రేడ్ జగదాంబ కూడా పార్టీ సభ్యురాలు; గుంటూరుజిల్లా మహిళాప్రచారక సంఘంలో పనిచేస్తున్నారు. కొడుకు కామ్రేడ్ గంగాధరరావు గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీలో సభ్యుడు. సుబ్రహ్మణ్యం గారిని మావిలేఖరి సంపర్శించినప్పుడు వారీవిధంగా చెప్పారు. సం.]

1938 లో నా కుమార్తెను బసవపున్నయ్య కిచ్చి వివాహం చేసేటప్పటికే అతడు కమ్యూనిస్టు అని నాకు తెలుసు. అయితే అతని అర్హత చూచి, ఇష్టపడి, వివాహం చేశాను. అప్పటికి, కమ్యూనిస్టులు ఉద్రేకస్వభావులనే అభిప్రాయంలో ఆసంబంధం చేయడం మంచిదేనని భావించాను కాని, నాఅల్లుడు కమ్యూనిస్టు ప్రచారంలో మునిగి, సాంఘిక దురాచారాలను, ఛాందసాలను వ్యతిరేకంగా నడవడం నాకెంతో వేదనగా ఉండేది. కాంగ్రెసు మంత్రివర్గపు రోజులలో అప్పటి పరిపాలనా విధానాన్ని వారు విమర్శించుతూంటే, కాంగ్రెసు సంస్థను దూషిస్తున్నారనే అపోహతో కోపగించుకొనేవాణ్ణి. మా అబ్బాయి గంగాధరరావు కూడా యితని స్నేహం చేసి చెడిపోతాడనే ఉద్దేశంతో అలా జరగకుండా నివారించడానికి విశ్వప్రయత్నం చేశాను. కొడుకునీ, రెండో కూతుర్నీ, చదువు మాన్పించి, వివాహాలు చేసి, యింట్లోనే ఉండేలాగు నిర్బంధించాలని చూచాను. కొడుకు చదువుకు 6 నెలలు జీతం పంపకుండా ఆపుజేశాను. కమ్యూనిస్టులంటే, పెద్దలు సంపాదించిన ఆస్తిని పాడుచేయడమే కార్యక్రమంగా పెట్టుకున్నవారని అసహ్యించుకునే వాణ్ణి. నా పెద్ద కుమార్తెలో కూడా కమ్యూనిస్టు భావాలు కలగకుండా చేయడానికి ఎన్నెన్నో చెప్పేవాణ్ణి.



లావు సుబ్రహ్మణ్యం

ఇలా కొన్నాళ్ళు గడిచాక యువకులు మాటల్లో రష్యాను గురించి, వివిధ దేశాల స్వాతంత్ర్య పోరాటాలను గురించి, చదువుతూంటే, వాటిని గురించి సమగ్రంగా తెలుసుకుందామనే కుతూహలం నాలో మొలకలెత్తింది. క్రమంగా కుతూహలం సానుభూతిగా మారింది. కమ్యూనిస్టులుకూడా దేశభక్తులే అనువిశ్వాసం యేర్పడింది. కమ్యూనిస్టుపార్టీ అంటే గాఢమయిన అభిమానం యేర్పడింది.

రెండవ సామ్రాజ్యవాద యుద్ధం వచ్చింది. జిల్లాలో ముఖ్యులందరూ అరెస్టు కాకుండా ప్రజలలో రహస్యంగా ప్రచారం ప్రారంభించారు. యువకులు వస్త్రాహారాలు లేకుండా ఉండడం, గంటల తరబడి చర్చలు సాగించడం, పోలీసుల నిర్బంధ విధానాన్ని చాకచక్యంతో తప్పించుకోవడం, చూచి ఆశ్చర్యపడేవాణ్ణి. నా కుమారుడు బి. ఏ. చదువుతూండగా వారంటు పుట్టింది. దాన్ని తప్పించుకొని, రహస్యంగా పనిచేయ నారంభించాడు. ఇది నాలో మొదట ఆందోళన కలిగించింది. కాని అతడు విపులంగా నచ్చచెప్పిన తరువాత, దేశం కొరకే గదా యిన్ని కష్టాలు పడడం! అని తెలుసుకున్నాను. నా అల్లుడికోసం, కుమారునికోసం, పోలీసులు విపరీతంగా తిరగడం ప్రారంభించారు. నేను ఉత్సాహంగా ఉండేవాణ్ణి. భయం ఉండేదికాదు. "స్వతంత్ర భారత్" పత్రికను తెల్లవారగా చదువుతూ, మనరాష్ట్రంలో కమ్యూనిస్టుల నాయకత్వం క్రింద నడిచిన ఉద్యమాల విషయమై తెలుసుకుంటూ, ఉండే వాణ్ణి.

ఒకనాడు నాకుమార్తె తన భర్తను కలుసుకోవడానికి బయల్దేరడం చూచాను. పోలీసులకు ఆచూకీ దొరుకుతుందనే దృష్టితో ఆమెను వద్దని నివారించాను. ఒకవైపు భర్తను చూడాలని కూతురు అభిలాష; మరొకవైపు, అల్లుడు పోలీసులకు చిక్కితే ఉద్యమానికి వాటిల్లే నష్టం!! నాలోనేను చాలాబాధపడ్డాను. కాని, సరియైన పనే చేశానని తర్వాత సంతోషించాను.

సామ్రాజ్యవాదయుద్ధం ప్రజాయుద్ధ దశకు మార్పుచెందింది. యుద్ధకృషిని ఆటంకపరచడంవల్ల మన దేశాన్ని జపాన్ సామ్రాజ్యవాదులకు ఒప్పచెప్పడమే జరుగుతుందని కమ్యూనిస్టులుగ్రహించి, సంరక్షణకై పాటుపడసాగారు. వెంటనే ఇతర్లు దుమారం చెలరేగించి, కమ్యూనిస్టులు ప్రభుత్వానికి ఏజంట్లయి పోయారని కొందరు దుష్ప్రచారం ప్రారంభించారు. వారి స్వాతంత్ర్యదీక్షను కళ్ళారచూచిన నేను యిదెలా నిజమని నమ్మగలను? ఇతర్లు కమ్యూనిస్టుల్ని గేలిచేస్తూంటే, నా కెంతో లజ్జగా వుండేది. యుద్ధస్వభావం యెందువల్ల మారిందో, కార్యక్రమాన్ని యెలా మార్చుకోవాలో, నాకేమీ తెలిసేదికాదు కాని, స్థానిక కామ్రేడ్సు విపులంగా బోధించిన తరువాత అర్థం అయింది.

పార్టీ రెండులక్షలనిధికి విరాళాలు వసూలు చేయవలసిందని పిలుపు యిచ్చింది. నాకు 12 యకరాల మాగాణివుంది. అందులో 4 యకరాలమ్మి, రు 6000 నాకుమారునిద్వారా పార్టీ నిధికి యిచ్చాను. మన పవిత్ర మాతృభూమి ఫాసిస్టు సామ్రాజ్యవాదుల చేతులలో పడకుండా దేశరక్షణకై కంకణం కట్టుకున్న పార్టీకి నేనిచ్చిన విరాళం సముద్రంలో నీటిబొట్టు.

మా గ్రామంలో రైతుసంఘం, కూలీసంఘం, యువజనసంఘం, మహిళాసంఘం, ఉన్నాయి. బాలసంఘంకూడా ఏర్పడింది. ప్రజా జీవితంతో ఇంతదగ్గర సంబంధం పెట్టుకొని, ప్రజా శ్రేయస్సుకై పాటుపడుతూన్న కమ్యూనిస్టు పార్టీలోనేను కూడా సభ్యుణ్ణి కావాలనే కోరికపుట్టింది. జూన్‌లో పార్టీసభ్యుణ్ణి కాగల భాగ్యం నాకు లభించింది. మ్యాట్రిక్ ఫైనల్ చదువుతూన్న నా రెండవకుమార్తెకు కూడా కమ్యూనిస్టు భావాలే ఉన్నాయి. చదువు పూర్తికాగానే ఆమెకూడా పార్టీ హోల్ టైమరుగా పనిచేస్తుందని నా ఆశ.

రెండోరంగం పేరెత్తితే, జర్మను సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం. 1943 మేలో, జర్మన్ రేడియో, "6 నెలల క్రితం యూరపులో రెండవరంగం తెరిస్తే, దాని నెదుర్కోడానికి మేం సిద్ధంగా లేం" అంటూ ప్రచారం చేసింది. దీని అర్థం ఏమిటి? ఎప్పుడూ యిలాగే ప్రచారం చేసిందా? లేదు. జర్మనీ విజయాలు పొందే రోజుల్లో "మిత్రరాజ్యాలు పశ్చిమఖండంలో దిగమనండి. మా తడాఖా చూపుతాం" అంటూ కోతలు కోసింది. ట్యునీషియా యుద్ధం చాలా ఆలస్యంగా ప్రారంభమయిందనీ, అలాగే సిసిలీలో కూడా చాలా ఆలస్యంగా ప్రారంభమయిందనీ అంటున్నది. ఈ ఆలస్యం అవకాశంగా తీసుకొని తాము చేయదలచుకున్న సన్నాహాలన్నీ చేసేసుకొన్నామన్నారు. "అట్లాంటిక్ గోడ" అనే ఒక దుర్భేద్యమగు కోటను నిర్మించామని ప్రగల్భాలు కొడుతున్నారు.

కాని, జర్మను ప్రచారానికి విలువ ఎన్నడో పోయింది. రష్యాపై దండయాత్రసమయంలో జర్మను సైన్యం 'అజేయం' అంటూ చేయబడిన ప్రచారం 1941 డిసెంబరు మాస్కో యుద్ధంతో బట్టబయలయింది. జర్మన్లు చలికాలంవల్ల అపజయాలు పొందామంటూ ప్రచారం గావించారు. ఈ వేసవికాలంలో, ఓరెల్, బైలోగ్రాడ్, ఖార్కోవ్‌లను రెడ్ఆర్మీ వశం చేసికొనడంతో, ఈప్రచారానికి కూడా విలువ లేకపోయింది.

ఇప్పుడు తూర్పు పశ్చిమరంగాలలో తగిలే దెబ్బలకు తాళలేక హిట్లరు "అట్లాంటిక్ గోడ" కట్టామనీ, "యూరోపియన్ రక్షణ కోట" నిర్మించామనీ, తమ భయాన్ని కప్పిపుచ్చుకోడానికి పెద్దగా అరుస్తున్నారు.

కాని ఈ ప్రచారాన్ని నమ్మేదెవరు? స్టాలిన్‌గ్రాడ్‌లో 3½ లక్షల జర్మను సైన్యం నాశనం చేయబడింది. 3 లక్షల 40 వేల మంది పట్టుబడ్డారు. ఉత్తర ఆఫ్రికాలో

అక్షరాజ్యాలు - మిత్రరాజ్యాలు
ఉభయ పక్షాల బలాబలాలు

[యూరపులో రెండవరంగం తెరవాలంటూ సోవియటు ప్రభుత్వమూ—ప్రజలేగాక, మిత్రరాజ్యాలలోని అభివృద్ధిని కాంక్షించే ప్రజలంతా కోరుతున్నారు. సోవియట్ సమాచారశాఖవారు ప్రకటించిన యీవ్యాసం, రెండవరంగం తెరవడానికి మిత్రరాజ్యాలకు బలమూ, అవకాశమూ కలవని రుజువు చేస్తుంది. ఇది ఇటలీ లొంగకపూర్వమే వ్రాయబడింది. 240 జర్మను డివిజన్లు సోవియటు యుద్ధరంగానికి అంటిపెట్టుకొని వున్నాయి. మిత్రరాజ్యాలకు 1 కోటి, 30 లేక 40 లక్షలదాకా సైన్యాలువుండి. 40 లేక 50 లక్షల సైన్యాన్నైనా మిత్రరాజ్యాలు పశ్చిమఖండంలో వుపయోగించితే, యుద్ధంలో 1943 లోనే విజయం లభించుతుంది అందుచేతనే, ప్రపంచప్రజలంతా రెండవరంగాన్ని కోరడానికి కారణం.]

★

ఇటలీ-జర్మనీ సైన్యాలు 3 లక్షలు చిత్తుచిత్తు అయాయి. సైగా, సిసిలీ, ఓరెల్, బైలోగ్రాడ్, ఖార్కోవు మొదలైనవి జర్మన్లచేయి జారాయి. ఇవంతా జరిగాక, ఇంకా జర్మనీ బలంగా వుందంటే నమ్మేదెవరు? మిలిటరీగా, జర్మనీకి కథ అడ్డం తిరిగిందంటే నమ్మ దెవరు?

ఇటలీ - జర్మనీలపై తుదిదెబ్బతీయడానికి మిత్రరాజ్యాలకుఅన్నివిధాలా అవకాశంవుంది

యుద్ధ ఉత్పత్తి

నెలకు బ్రిటన్ రెండువేల టాంకులను, అమెరికా 3 వేల టాంకులను, కెనడా 500 టాంకులను ఉత్పత్తి చేస్తున్నాయి. బ్రిటన్-అమెరికారాజ్యాలు మొత్తంమీద 6 వేల టాంకులను నెలకు ఉత్పత్తి చేస్తున్నాయి. ఇక జర్మనీ, దాని క్రిందనున్న యూరోపియన్ దేశాలు నెలకు 3 వేల టాంకులనే ఉత్పత్తి చేస్తున్నాయి.

బ్రిటన్, కెనడా, అమెరికాలు కలిసి 10 వేల ఫిరంగులను నెలకు తయారు చేస్తుంటే, జర్మనీ 4 వేలను మాత్రమే తయారుచేయగల్గుతోంది.

ఈ విధంగా టాంకులలోను, ఫిరంగులలోను రెండురెట్ల బలం మిత్రరాజ్యాలకుఉంది.

విమాన బలం

నేడు బ్రిటన్, అమెరికా, కెనడాలు నెలకు 10–11 వేల విమానాలు తయారు చేస్తుంటే, జర్మనీ 4 వేలు తయారు చేస్తోంది. కనుక ఈ విషయంలోగూడ మిత్రరాజ్యాలకురెట్టింపు బలంవుంది. ఇంతేగాక, జర్మను విమానాలు చాల భాగం సోవియటురంగంలోనే చిక్కుకొని వున్నాయి. అందుచే పశ్చిమ ఖండంలో మిత్రరాజ్యాలు దిగితే, జర్మను విమానబలానికి నాల్గురెట్లు బలం వారికుంటుంది.

విమాన ప్రతికూల శతఘ్నులతో పెద్ద కోటను పశ్చిమాన నిర్మించామనే జర్మన్ల డంబాలకు ఇప్పుడు విలువలేదు. జర్మనీ, ఇటలీలపై నేడు మిత్రరాజ్యాలు కురిపించే బాంబుల వర్షమే అందుకు నిదర్శనం. జర్మను విమానాలు బ్రిటనుపై తీవ్రంగా దాడిసల్పిన సమయంలో 4 లేక 5 వందల టన్నుల బాంబులకన్నా మించివేయలేదు. కాని నేడు బ్రిటిషు-అమెరికన్ విమానాలు 1000 మొదలు 2 వేల టన్నుల బాంబులను జర్మను పట్టణాలపై వేయడం పరిపాటిఅయిపోయింది.

నౌకా బలం

3½ సంవత్సరాలలో బ్రిటను 5 యుద్ధ నౌకలను, 5 విమానవాహక నౌకలను, 27 క్రూయిజర్లను, 94 డిస్ట్రాయర్లను పోగొట్టుకొంది. అయినా ఈనష్టాన్ని పూడ్చుకుంటూ నౌకానిర్మాణం గావించింది. ఈనాడు యుద్ధానికి పూర్వంకంటె ఎంతో బలపడివుంది. మొదటి రెండున్నర సంవత్సరాలలో 500 నౌకలు నిర్మించబడినాయి.

అమెరికా యుద్ధంలో ప్రవేశించిన నాటి నుండీ బ్రహ్మాండంగా నౌకానిర్మాణానికి పూనుకొంది. ఈనాడు 17 యుద్ధ నౌకలను, 13 పెద్దవిమాన వాహక నౌకలను, ఇంకా అనేక ఇతరరకాల నౌకలను అమెరికా నిర్మిస్తోంది. ఈసంవత్సరం రెట్టింపు యుద్ధనౌకలు నిర్మించబడుతాయని అంచనా. ఇక రైనాతి (కాన్వాయ్) నౌకలు విరివిగా నిర్మించబడుతున్నాయి.

యుద్ధ ప్రారంభంలో జర్మనీకి 6 యుద్ధ నౌకలు, 8 క్రూయిజర్లు, 50 డిస్ట్రాయర్లు-టార్పెడోబోట్లు ఉండేవి. నౌకావ్యూహంలో హిట్లరు తెలివితక్కువ ఫలితంగా వీటిలో చాలభాగం నాశనమయ్యాయి. ఈ నష్టాలు పూడ్చుకొనకుండా నౌకానిర్మాణ ప్రదేశాలపై నిరంతరం బాంబుల వర్షం కురుస్తోంది. ఇటలీ కూడ చాలా నష్టపడింది. తగిన విమాన రక్షణ లేయలేకపోవడంవల్ల, ఉన్నకొద్ది నౌకలు కూడా రేవులుదాటి (మిగతా 8 వ పేజీలో)

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE